






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 01 నవంబర్ 2025


### యస్.బి.ఐ.టికి ప్రతిష్టాత్మక

## ఐ.బి.ఎమ్. ఎక్సలెన్స్ అవార్డు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఐ.బి.ఎమ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన ఐ.బి.ఎమ్. సి.యస్.ఆర్. యాన్యువల్ సమ్మిట్ 2025 పేరిట ఐ.బి. యమ్. సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు అధికారులతో పాటు కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో అవార్డును

2లో

### మెగా రక్తదాన శిబిరానికి

## భారీ స్పందన: పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ అమరవీరులో వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం రూరల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1,500 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారని, ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. తలసేమియా రోగులకు ప్రతి15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని, అందు కోసమే అమరవీరుల త్యాగాలకు నివాళిగా

2లో

## సిపిఎం నేత సామినేని రామారావు దారుణ హత్య.....





ఫైల్ ఫోటో

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పాతర్ల పాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు దారుణ హత్యకు గురయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున సుమారు ఐదున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి అతి కిరాతకంగా హత్య చేశారు. రోజు దినచర్యలో భాగంగా తెల్లవారుజామున వాకింగ్ చేసుకొని ఇంటికి వచ్చి ఇంటిలో పనులు చేసుకుంటుండగా అప్పటికే ఇంటిలో మాటు వేసిన దుండగులు దారుణంగా హత్య చేసి చంపారు. నిత్యం గ్రామంలో పేద ప్రజల అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పనిచేస్తూ సిపిఎం పార్టీ గ్రామంలో బలమైన శక్తిగా

2లో

### సమైక్యతా భావం పట్ల అవగాహన

## కల్పించడమే లక్ష్యం

**-:పోలీస్ కమిషనర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ

2లో

### సాయి నామస్మరణతో

## మారుమోగిన పెనుబల్లి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కార్తీక మాసంలో పెనుబల్లి గ్రామంలో అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప స్వామి, హనుమాన్, షిరిడీ సాయిబాబా, వరహి, భవానీ, శివ మాలల మండల దీక్ష పీఠాలలో ప్రత్యేక పూజలతో భజన, భక్తి గేయాలతో పెనుబల్లి గ్రామం మారుమోగి పోతుంది. ఈ క్రమంలో గురువారం పెనుబల్లి సాయి దీక్ష పీఠంలో గురు సాయి బొర్రా



### జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు

## ఎంపికైన శ్రీనిధి స్కూల్ విద్యార్థులు

**– క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్**
మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్

2లో

# యస్.బి.ఐ.టి.కి ప్రతిష్టాత్మక ఐ.బి.ఎమ్. ఎక్సలెన్స్ అవార్డు

మొదటిపేజీ తరువాయి

అందుకున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఈ అవార్డుకు కేవలం 4 కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా తెలంగాణా నుంచి ఎస్.బి.ఐ.టి. కళాశాల ఒక్కటే ఎంపికైనట్లు, ఇది తమ కళాశాలకే కాక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు.కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.యస్.ఆర్) లో భాగంగా ఐ.బి.యమ్. సంస్థ గత మార్చి నెలలో తమ కళాశాలలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ టెక్నాలజీ పై 60, ఏడబ్ల్యుయస్ క్లౌడ్ టెక్నాలజీ పై 60 మంది విద్యార్థులకు శిక్షణను దిగ్విజయంగా నిర్వహించినందుకు గాను గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలలో 46 మంది విద్యార్థులు సైబర్ సెక్యూరిటీలో, 50 మంది విద్యార్థులు ఏడబ్ల్యుయస్ క్లౌడ్ టెక్నాలజీలో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికేట్లు పొందారని తెలిపారు.ఐసీటి అకాడమీ వారి సౌజన్యంతో తమ కళాశాల ఎన్నో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందని, అందులో భాగంగానే ఈ ఐ.బి. యమ్. సియస్ఆర్ పూర్తి చేయగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ తో పాటు డేటా ఎనలిటిక్స్ పై శిక్షణా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు అందుకున్న వారిలో కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత కూడా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, టి. పి. ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా. జి. ప్రభాకర్, పాల్గొన్నారు.

## సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం:పోలీస్ కమిషనర్

మొదటిపేజీ తరువాయి



ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. లాకారం ట్యాంక్ బండ్ నుండి KMC స్పోర్ట్స్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు.యువత, ప్రజలు, వాకార్స్ అసోసియేషన్, సీనియర్ సిటీజన్స్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, సుశీల్ సింగ్, నర్సయ్య, డాక్టర్ ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి స్కూల్ విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి

ఛాంపియన్లుగా నిలిచారు. క్రీడా విభాగాల్లో చక్కని ప్రదర్శన కనబరిచి పాఠశాలకి గౌరవాన్ని పెంచారు. ముఖ్యంగా అండర్ 17 కబడ్డీ విభాగంలో మొత్తం ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు డైరెక్టర్ చందు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వాలని ఆశాభా వం వ్యక్తం చేశారు. అండర్ 17 కబడ్డీ బాలికల విభాగం నుండి బి. ఉదయశ్రీ ఎస్. బాలపార్థిక ఎం. మౌనిక వై. నవ్య రెడ్డి ఎన్నికైయ్యారు.అండర్ 17 కబడ్డీ బాలుర విభాగం నుండి డి. నాగ అఖిల్ ఎస్.డి. అహ్మద్ ఎన్నికైయ్యారు. ప్రస్తుతం జిల్లా స్థాయి క్రీడలకు శిక్షణ పొందుతూ సన్నద్ధమవుతు నవంబర్ 2 వ తారీకు సర్దార్ పటేల్ స్టేడియంలో బాలురు, 3న తనికెళ్ళలో జరుగు అండర్ 17 గర్ల్స్ విభాగంలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు , పి.డి. మరియు పి.ఇ.టీ.లు ప్రవీణ్ కుమార్, శివ, కరిష్మా ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అడుగు తడబడకుండా!

### -చిన్న పాదాలకు పెద్ద అండ!!

### -పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా%ొ% ముళ్లు, రాళ్లు గుచ్చుకోకుండా%ొ% చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన: పోలీస్ కమిషనర్

మొదటిపేజీ తరువాయి



ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయ డానికి సహకరించిన ఖమ్మం రూరల్, ముదిగొండ, కూసుమంచి, నేలకొండపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ లు మురళి, రాజు, సంజీవ్,సాగర్, ఎస్ ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత సామినేని రామారావు దారుణ హత్య....

మొదటిపేజీ తరువాయి

ఎదిగేందుకు ఆయన చేసిన శ్రమ మరువలేనిది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా సిపిఎం పార్టీలో సేవలందించారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. సమాచారం తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్ గ్రామాన్ని సందర్శించారు. వైరా సీఐ వెంకటప్రసాద్, చింతకాని ఎస్ఐ వీరేందర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నాయకులు బండి రమేష్ పొన్నం వెంకటేశ్వర్లు మడిపల్లి గోపాలరావు వత్సవాయి జానకిరాములు రాచబంటి రాము తదితర నాయకులు సందర్శించారు.

## సాయి నామస్మరణతో మారుమోగిన పెనుబల్లి

మొదటిపేజీ తరువాయి

శ్రీను ఆధ్వర్యంలో సాయి భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయి దీక్ష పీఠంలో సంధ్యా హారతి అనంతరం మేడూరి భజన బృందంచే సాయి, అయ్యప్ప, భజనతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి పెను బల్లి, విఎం బంజర్ గ్రామస్థులు, భక్తులు చేరుకుని భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. తేజ్ హారతి అనంతరం అల్పాహార ప్రసాదం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయి మాల, అయ్యప్ప మాల, భవానీ మాల దారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పోతినేని నిజం తెలుసుకొని మాట్లాడాలి

### -హత్య రాజకీయాలకు కాంగ్రెస్ దూరం

### -సామినేని ని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### -హత్యను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ

చింతకాని సూర్య మేజర్ న్యూస్



సిపిఎం పార్టీ నాయకులు పోతినేని సుదర్శన్ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్య అత్యంత దురదృష్టకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. హత్య చేసిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి హత్య రాజకీయాలు తెలియని తేజ ప్రజల అభివృద్ధికి కృషి చేయడమే తెలుసునని సిపిఎం పార్టీని విమర్శించారు. సిపిఎం పార్టీ తన ఉనికి కోసమే హత్య రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. నిజాలు బయటికి వచ్చిన తర్వాత పోతినేని చేసిన ఆరోపణ ఎలా సరిదిద్దుకుంటారో మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. హత్య జరిగిన విషయ.

## సామినేని రామారావు అత్యంత బాధాకరం

### – ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క....

ఖమ్మం (సూర్య బ్యూరో):



సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు హత్య విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణము ఉన్న సందర్భంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగటం దురదృష్టకరమని అన్నారు. సామినేని రామారావు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని దోషులు ఎంతటి వారినైనా ఛేదించి కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు.

# యేసు నాధుని ప్రేమపై అతి చిన్న వయసులో పునీతురాలైన సునీత చిన్న తేరేజమ్మ

**–ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ.ఫా.అమృత రాజ్**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 31 :**

ఏసు ప్రభువు పై భక్తి ప్రేమ విశ్వాసంతో అతి చిన్న వయసులోనే పునీతురాలైన గొప్ప తల్లి సునీత చిన్నతేరేజమ్మ అని ఆంధ్ర– తెలంగాణ రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ. ఫా. అమృతరాజు అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పునీత చిన్నతేరేజమ్మ దేవాలయ 52వ మహోత్సవ వేడుకలను కల్లూరు విచారణ గురువులు రెవ. ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో ఘనంగా మహోత్సవ వేడుకలను నిర్వహించారు, ఉదయం 10 గంటల నుండి ఆర్ సీ యం చర్చి ప్రాంగణం లో కోలాటం, నృత్యంతో గురువులకు స్వాగతం పలుకుతూ అంగరంగ వైభవంగా పునీత చిన్నతరేజమ్మ దేవాలయ 52వ వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు ఆటపాటలతో సందడి చేస్తూ తిరుగులకు స్వాగతం పలుకుతూ కల్లూరు విచారణ సంఘస్తులు, మర్యాపూర్వకంగా యువకులు, సిస్టర్లు గురువులకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ప్రొవెన్షనల్ దివ్య బలి పూజను నిర్వహించి ప్రసంగించారు తల్లి ప్రేమ గొప్పతనాన్ని మరియ తల్లి యొక్క విశేషాలను క్లుప్తంగా వివరించారు యేసునాధుడు సిలువ పై మనల కోసం మన పాపాల కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేవుడని ఈ లోకానికి వెలుగై వచ్చి మన మధ్యలో ఉంటూ ప్రేమ అనురాగాలను నేర్పి తోటి వారితో ప్రేమగా ఉండాలి మనకు ఉన్నదాంట్లో ఇతరులకు సహాయపడాలి పేదలకు దానధర్మాలు చేయాలి నరహత్యలు చేయరాదు అంటూ అనేక ప్రేమను పంచి మన మధ్యలో ఉంటూ తాను పడిన కష్టాలు అనుభవించిన శ్రమలను కల్వరి గిరి కొండ పై అతికిరాతంగా సిలువ వేసి ప్రాణ త్యాగం చేసిన మనకై మరణించి మన పాపాలను క్షమించి మనలకు నిత్యం పరలోక రాజ్యానికి అధిపతి నేనున్నానంటూ మనకు అనేక గొప్ప వెలుగులను, అద్భుతాలను, రోగులను తాకి మంచి వ్యక్తులుగా మార్చి, గొప్ప విశేషాలను అద్భుతాలను సృష్టించిన ఒకే ఒక వ్యక్తి ఆయనే యేసుక్రీస్తు అని అన్నారు, అనంతరం కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలకు మహా అన్న ప్రసాదములను అందించారు అనంతరం సాయంత్రం 6 గంటల నుండి అంబేద్కర్ నగర్లోని పురవీధులలో పునీత చిన్నతరేజమ్మ స్వరూపాన్ని, మరియమాత స్వరూపాన్ని, భక్తులు భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర–తెలంగాణ రాష్ట్రాల కౌన్సిలర్ రెవ. ఫా. ధనరాజ్, కల్లూరు సహాయ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయ్, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ ఫ్రాన్సిస్, రెవరెండ్ ఫాదర్ మ్యారియో, రెవరెండ్ ఫాదర్ రాజు, రెవరెండ్ ఫాదర్ మనోజ్, కల్లూరు విచారణ ప్యారిస్ కమిటీ, ఉపదేశకులు, 10 గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను విజయ వంతం చేయండి

**–వెంకటేష్ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి**







**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 31 :**

సమా సమాజ స్థాపన కోసం, విద్యార్థుల హ క్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న ప్రగతి శీల ప్రజాస్వా మ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఖమ్మం జిల్లా 23వ మహాసభలు నవంబర్ 4న సత్తుపల్లి పట్టణంలో నిర్వహించబడనున్నాయి.ఈ మహాసభలను సామాజిక స్ఫూర్తితో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ పిలుపునిచ్చారు. స్థానిక కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు మహాసభలు జయప్రదం చేయాలనీ ర్యాలీ నిర్వహి ంచారుఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ. 1960 దశకం చివరిలో దేశంలో, ప్రపంచవ్యాప్తంగా వెల్లువలా వచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతి విముక్తి ఉద్యమాల ప్రభావంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా పిడిఎస్‌యూ ఆవిర్భవించింది. జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కొలశంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, సాంబయ్య వంటి విప్లవ విద్యార్థి వీరులు విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్యా స్థాపన కోసం, సమా నత్వ సమాజం కోసం తమ ప్రాణాలను అర్పించారు అని గుర్తుచేశారు .సామాజిక, ప్రజాతంత్ర, విప్లవోద్యమాలకు పురిటిగడ్డ అయిన చారిత్రాత్మక సత్తుపల్లి కేంద్రంలో ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహి ంచడం గర్వకారణం. కావున ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు మహాసభల విజయవం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి శశి కిరణ్ నాయకులు మానుదీప్, నీలోఫర్ లహరి, ఝాన్సీ, పావని,నాగేశ్వరి, రాజీవ్ గాంధీ రియ్యజ్, రాంచరణ్ శ్రీనివాస్, మణికంఠ రాములు పాల్గొన్నారు.

# నవంబర్ 13 లోపు వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి ....

**–ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్**

**–నవంబర్ 15న ఇంటర్వ్యూ నిర్వహణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నవంబర్ 13 లోపు వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంట్రాక్ట్/గౌరవ వేతనం పద్ధతిలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 12 ప్రొఫెసర్, 26 అసోసియేట్ ప్రొఫెసర్, 8 అసిస్టెంట్ ప్రొఫెసర్, 36 సీనియర్ రెసిడెంట్, 2 ఐసియూ స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేయుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్, ఆఫ్ లైన్ పద్ధతులలో నవంబర్ 4 నుంచి నవంబర్ 13 లోపు దరఖాస్తులు సమర్పించాలని, నవంబర్ 15 న ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టులకు సంబంధించిన నియమ, నిబంధనలు, అర్హతలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://khammam.telangana.giv.in వైద్య కళాశాల వెబ్సైట్ https://gmckhammam.orgనందు పరిశీలించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**–తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత.**

**– ఏ ఐ యూ కె యస్.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మొంతే తుపాన్ కారణంగా నష్టపోయి రైటంగాన్ని ప్రభత్వం ఆదుకోవాలని, కొను గోలు కేంద్రాలను తక్షణమే ప్రారభించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యూ కె స్ )సత్తుపల్లి మండలకమిటి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, కార్యదర్శి బిరిల్లి లాజర్ మాట్లాడుతూ మొంత తుపాన్ కి ముందు తర్వాత భారీ వర్షాలు కారణం గా మండలం వరి, పత్తి, మొక్కజొన్న, తదితర రైతంగం తమ పంటలు తీవ్రంగా నష్టపోనరాని, కనీసం ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం అంచనాలు వేయకుండా సోద్యం చూస్తుందని వరున్నారు. వర్షాలు ఎక్కువ రావడం తో వరి మునిగిపోయి మొక్కలు రావడం జరుగుతుందని వారు అన్నారు. పత్తి రైతులు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని వరి పత్తి ఎకరానికి 20000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని తడిసిన ధాన్యాన్ని రంగు మారిన మొలకెత్తిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరలు ప్రకారం కొనుగోలు చేయాలని వారు అన్నారు. తుఫాన్ కారణంగా మండలంలో నష్టపోయిన పంటలను సమగ్రహ సర్వే చేసి పంటల నష్టపోయిన రైతన్న ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రైవేట్ వ్యాపారస్తులు చేతులలో మోసాలుకు రైతాంగం గురికావాల్సిన పరిస్థితి నెలకొందని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ వెంకటేష్ , బొజ్జ విశ్వనాథం, నడికుదురు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైరా నియోజకవర్గ ఇన్చార్జిగా

**:– ఆత్మకూరి శేషగిరిరావు నియామకం..**

**వైరా సూర్య ఆర్సి:**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైరా నియోజకవర్గ ఇన్చార్జిగా ఆత్మకూరీ శేషగిరిరావుని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మరియు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్, నాయకత్వంలో నియమించారు మీడియా రంగంలో అపార అనుభవాన్ని కలిగి ఉన్నారని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సహకారం తో నియమించినట్టు వారు తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ మాట్లాడుతూ నన్ను మాట్లాడుతూనమ్మి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైరా నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు ముందుగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అదేవిధంగా ఆర్యవైశ్య యువత నేడు అన్ని రంగాలలోనూ ముందుందని, ముఖ్యంగా వాణిజ్య,వ్యాపార, పరిశ్రమకరంగాలలో తమ సత్తా చాటుతుందని ప్రశంసించారు.దేశం ఎదుగుదలలో ఆర్యవైశ్య పాత్ర చాలా కీలకమని వారు తెలిపారు. అదేవిధంగా ఆర్యవైశ్య ఎదుగుదలకు నా వంతు సహకారం ఉంటుందని వారు తెలియజేశారు. నా నియమాకానికి కృషిచేసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత అభిమాన సంఘానికి మరియు ఆర్యవైశ్య నియోజకవర్గ మండల పట్టణ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు

**– సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో...**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**
మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో అన్నీఇంజనీరింగ్ బ్రాంచీలు, యంబీఏ, డిప్లొమా విద్యార్థినీ,విద్యార్థులతో జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ మరియు రాజకీయ సమైక్యత మరియు ఐక్యతను పెంపొందించడంలో ఆయన కీలక పాత్రను గౌరవించేందుకు, జాతీయ ఐక్యతా దినోత్సవం అని కూడా పిలువబడే రాష్ట్రీయ ఏక్తా దివస్ను ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జరుపుకుంటారు.స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని భారతదేశం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) జరుపుకుంటుంది.2025లో పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఈ ఆచారం చాలా ముఖ్యమైనదని. 1947 తర్వాత 560కి పైగా రాచరిక రాష్ట్రాలను ఏకీకృత భారతదేశాన్ని ఏర్పాటు చేయడంలో సర్దార్ పటేల్ దార్శనికత , ప్రయత్నాలను గౌరవించేందుకు



భారత ప్రభుత్వం 2014లో మొదటిసారిగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ప్రవేశపెట్టింది. దేశ పురోగతి దాని ఐక్యతపై ఆధారపడి ఉంటుంది అనే సూత్రాన్ని అనుసరించి జాతీయ ఐక్యత, సమగ్రత మరియు భారతదేశ వైవిధ్యంలో కనిపించే బలం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయడం ఈ దినోత్సవ వేడుకలు కళాశాలలో జరిపించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

# ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావుకు శుభాకాంక్షలు

**–ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సింగరేణి కిష్టారం ఓసి ప్రాంగణంలో కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొని అడిషనల్ జనరల్ మేనేజర్ నరసింహారావు ను అభినందిస్తూ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందిస్తూ కిష్టారం ఓసి అధికారులు , ఉద్యోగుల సమన్వయంతో కిష్టారం ఓసి లక్ష్యం ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పై అధికారులతో



సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , అఫ్రోజ్ , నాయకులు రషీద్ , పొట్టి కిరణ్ , రాజు , శ్రీధర్ , రాజ్ కుమార్ , శుక్రు , రాంబాబు , శ్రీనివాస్ , రాజేష్ , రమేష్ , అశోక్ ,హమీద్, బాజీ పాషా ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాట ఫలితమే హక్కులు బాధ్యతలు






**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 31 :**
ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం కల్లూరులోని మున్సిపాలిటీ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి వద్ద ఏఐటీయుసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా కార్మికులు జరుపుకున్నారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వంశీ లు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ ఏఐటీయూసీ దీక్షా దినంగా పోరాటాలకు పదును పెడుతూ దేశవ్యాప్తంగా కోటానుకోట్ల కార్మికులు దిమ్మెల వద్ద తోరణాల ఆవిష్కరించి దిమ్మెల వద్ద జండాలను ఎగరవేశారని అన్నారు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాల ద్వారా సంపాదించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను మార్చేసి నాలుగు కోడ్ లుగా కార్పొరేట్లకు అనుకూలంగా మార్చేశారని అన్నారు ఏఐటీయూసీ పోరాటాలు చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తూ హక్కులు బాధ్యతలు వేతనాలు పెంపుదల అనేక పోరాటాలు చేస్తూ కార్మికులకు అండగా ఉంటుందని ఉందని ఈ విధంగా పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులుఏఐటీయూసీ జండా కింద పనిచేస్తున్నారని ఆదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దామాల దయాకర్ రావు, వజ్రేమ్మయా, ప్రకాష్ ,యశోద, మణి రాజు , చింత పంటి శ్రీనుతోపాటు ఆసుపత్రి కార్మికులు వంశీ ప్రమోద్ సురేష్ మేరీ మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రజాపక్షం న్యూస్ కల్లూరు.

## ఈపిఎఫ్ఓ ఫించన్ దారులు జీవన ప్రమాణ పత్రం మొబైల్ యాప్ ద్వారా సమర్పించవచ్చు....

**–ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ.పి.ఎఫ్.ఓ. ఫించన్ దారులు జీవన ప్రమాణ పత్రం మొబైల్ యాప్ ద్వారా సమర్పించవచ్చని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (EPFO), వరంగల్ ప్రాంతీయ కార్యాలయం తమ పరిధిలోని పింఛనుదారుల కోసం జీవన ప్రమాణ పత్రం (Life Certificate) సమర్పణ ప్రక్రియను మరింత సులభతరం చేసిందని, పింఛన్ దారులు ఇక పై ఫేస్ ఆధారిత గుర్తింపు యాప్, ఉమంగ్ యాప్ ద్వారా తమ జీవన ప్రమాణ పత్రాన్ని మొబైల్ ద్వారానే సమర్పించవచ్చని తెలిపారు. ఫేస్ ఆధారిత గుర్తింపు యాప్ ద్వారా పింఛనుదారులు కేవలం తమ ముఖాన్ని చూపించడం ద్వారా ధృవీకరణ పూర్తవుతుందని, గతంలో వృద్ధాప్యంలో ఉన్న పింఛన్ దారులకు వేలి ముద్రలు సరిగా నమోదు కాకపోవడం వల్ల పింఛను నిలిపివేయబడిన సందర్భాలు ఎదుర య్యాయని, ఇప్పుడు అలాంటి సమస్యలు తొలగనున్నట్లు తెలిపారు. పింఛన్ దారులు ఈ.పి.ఎఫ్.ఓ. నుండి పెన్షన్ కొనసాగించేందుకు ఫేస్ ఆధారిత గుర్తింపు యాప్ ద్వారా లేదా మీ సేవా / ఈ-సేవా కేంద్రాలు లేదా పోస్టాఫీస్ ద్వారా డిజిటల్ జీవన ప్రమాణ పత్రాన్ని సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలోనే జీవన ప్రమాణ పత్రం సమర్పించాల్సిన అవసరం ఉండేదని, ఇక నుంచి ఏ నెలలో నైనా జీవన ప్రమాణ పత్రం సమర్పించవచ్చని మరింత సమాచారం కోసం వరంగల్ పీఎఫ్ కార్యాలయాన్ని 0870-2447772 / 9440965784 నంబర్లలో, ఖమ్మం జిల్లా పీఎఫ్ కార్యాలయాన్ని 0874-2223994 నంబరులో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఫించన్ దారులు వినియోగించుకోవాలని శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అండర్ 17 కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికలు

**– హాజరైన 67 మంది బాల బాలికలు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
అండర్ 17 కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపికలను మండల విద్యాధికారి ఎస్ సత్యనారాయణ ప్రారంభించారు. శుక్రవారం పెనుబల్లి మండల పాఠశాల స్థాయిలో జిల్లా పరిషత్ హై స్కూల్ వీఎం బంజర్ నందు ఫిజికల్ డైరెక్టర్ బండి రాము ఆధ్వర్యంలో అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఈ కబాడీ పోటీల ఎంపికలకు 32 మంది బాలికలు, 35 మంది బాలురు మొత్తం 67 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కబాడీ పోటీలకు ఎంపికలో జడ్పీహెచ్ఎస్ చింతగూడెం, కొండ్రుపాడు, లింగగూడెం, రాళ్లపెంట, కేజీబీవీ ఉప్పల చిలక, ఎం జె పి బాలికలు లంకపల్లి, సత్తుపల్లి, టిజిఆర్డబ్ల్యుఎస్ అడవి మల్లెల, పీజీ మోడల్ స్కూల్ టేకులపల్లి, టీజీ సాంఘిక సంక్షేమ పాఠశాల తాళ్లమడ, రమేష్ కై స్కూల్, జడ్పీహెచ్ఎస్ వీఎం బంజర్ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే



-సామినేని రామారావు హత్య బాధాకరం

-కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం దారుణం

-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

సామినేని రామారావు హత్య చాలా బాధాకరమని నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత చరిత్ర చూసుకుంటే కాంగ్రెస్ ఎప్పుడూ హింసా రాజకీయాలను ప్రేరేపించడం ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టలేదని విచారణ పూర్తికాకుండానే కాంగ్రెస్సే హత్య చేసిందని కొంత మంది రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం వారి కుటిల బుద్దికి నిదర్శనం అని అన్నారు. హత్య జరిగిన సంఘటన తెలియగానే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖండించి హుటాహుటిన పోలీస్ అధికారులకు విచారణ నిమిత్తం ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలియజేశారు. పాతర్లపాడు లో జరిగిన హత్యను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించాలని చూస్తున్న సిపిఎం నాయకుల వైఖరి బాధాకరం వారి వైఖరిని ఖండిస్తున్నామని,పచ్చ కామెర్ల వచ్చిన వారికి లోకం అంతా పచ్చగా ఉంటుందని అన్నట్లు... హత్య రాజకీయాలు చేసేది ఎవరు ఏమిటి అనేది ఒక్కసారి గత చరిత్ర చూస్తే గోకినేపల్లి, తెల్దారుపల్లి ఈ జిల్లాలో జరిగిన అనేక ఘటనలు చూస్తే ఎవరు హత్య రాజకీయాలు చేస్తున్నారని ఇట్టే తెలిసిపోతుందన్నారు. ఆ పార్టీ పెద్దలు జరిగిన ఘటనను కావాలని పక్కదారి పట్టించడం చేస్తున్నారన్నారు.జరిగిన ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆ చర్యను ఖండిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ దోషులను కఠినంగా శిక్షిస్తాం అని ,వెంటనే పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పోలీస్ వారిని క్లూస్ టీం, స్నిపర్ డాగ్స్ రంగంలోకి దింపారన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతుంది అని ఇలాంటి చర్యలకు దిగింది అని సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్ విమర్శలు చేయడం శోచనీయమన్నారు.ఇలాంటి చర్యల వెనుక భట్టి విక్రమార్క ఉండటం వలనే జరుగుతున్నాయి అని చెప్పడం మరి అత్యంత బాధాకరం అని,వారు ఇలాంటి మాటలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే హింస గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు అని విమర్శించారు.హింస అనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి వ్యతిరేకం... అది జిల్లా ప్రజలందరికీ తెలుసునని,పాతర్లపాడు లో జరిగిన హత్యకు కాంగ్రెస్ పార్టీకి గాని అక్కడ లోకల్ నాయకులకు గాని ఎటువంటి సంబంధం లేదన్నారు.దోషులు ఎవరైనా ఎంతటి వారైనా అతిత్వరలోనే పట్టుకొని శిక్ష పడే విధముగా చూస్తామని ఆ విధముగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభుత్వాన్ని కోరారు.గతంలో వేరే గ్రామం లో జరిగిన హత్య,ఈ హత్య కాంగ్రెస్ పార్టీ చేసింది అని చెపుతున్నారు వారు ఏదైతే చెప్పారో గతంలో హత్య జరిగింది అని ఆ గ్రామంలో కూడా ఎంతటి భయభ్రాంతులకు గురిచేసినా అక్కడ కూడా మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇచ్చి ప్రజలు మీ అబద్ధపు మాటలను,మీ ద్వంద చర్యలను వ్యతిరేకించారన్నారు.ఇక్కడ కూడా అలాంటి విధంగానే ఉంటుంది కొద్ది రోజుల్లోనే ఆ దోషులను పట్టుకొని శిక్షించే విధంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందన్నారు.దయచేసి రాజకీయాలను శవరాజకీయాలుగా మార్చోదని..భవిష్యత్ లో ఇలాంటి శవ రాజకీయాలను ఎవరు ప్రోత్సహించోదని కోరారు. ఈ జిల్లాలో హింస తోనే రాజకీయాలు చేసిన పార్టీలు కొన్ని ఉన్నాయనీ,హింస తోనే ఏదైనా సాధించవచ్చు అని పార్టీలు అనేక ప్రాంతాల్లో ఉన్నాయన్నారు.సమాజానికి కలుషితం చేయాలని మరే పార్టీ చూడలేదుఅని అన్నారు.42 ఏళ్లుగా జిల్లా రాజకీయాలు చూస్తున్నా వారితోనే ప్రారంభమైన హింసా రాజకీయాలు వారితోనే అంతం అయ్యాయి అని అనిపిస్తుందనీ,ప్రస్తుత రాజకీయాలు చూస్తే తెలుస్తుందన్నారు.ఈ రకమైన పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉన్న జిల్లాలో ఈ తరహా ఘటనలు ఎప్పుడో మర్చిపోయామని, వ్యక్తిగత ఘటనలను ఎటువంటి ఆధారాలను లేని విషయంలో దోషులు ఇంకా దొరకని ఈ ఘటనలో రాజకీయ ఆరోపణలు చేయడం చాలా పెద్ద దుర్మార్గమైన రాజకీయ చర్య అని అన్నారు.వారు ముందుగానే ఊహించుకొని ఎవరి మీద దుమ్మెతి పోస్తే వారికి రాజకీయ ప్రయోజనం వస్తుంది అని చేసే ఆరోపణలు ఇది రాజకీయాల్లో మంచి పద్దతి కాదు అని అన్నారు. నిజానిజాలు బయటకు వచ్చే అంతవరకు వారికి ఓపిక ఉండాలనీ,భట్టి గాంధేయ వాదంలో రాజకీయాలు చేస్తున్నారనీ,భట్టి పై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని, ఆయనపై చేసిన విమర్శలు విరమించు కోవాలన్నారు.ఎంత తొందరపడి నిజం తెలిసిన రోజున వారు వెనుకకు తీసుకోలేని ఆరోపణలు చేశారు ఈ రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తి మీద ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఈ హత్యలో రాజకీయ పరమైన అంశాలు ఉన్నాయా లేదా అనేది కూడా సి.పి.ఎం.పార్టీ వారు పరిశీలన చేశారా లేదా చేస్తే వారు నిజంగా ఇలాంటి ఆరోపణలు చేసే వారు కాదేమో...మీలాంటి పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరైన పద్దతి కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ లు పాల్గొన్నారు.

# తాసిల్దార్,వ్యవసాయ అధికారులకు వినతిపత్రాలు

-ముందా తుఫాన్ తో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్







సింగరేణి కారేపల్లి అక్టోబర్ 31)సింగరేణి మండలం మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తడిసిన పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.సింగరేణి మండల తాసిల్దార్,వ్యవసాయ అధికారులకు వినతిపత్రం.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) సింగరేణి మండల కమిటీ డిమాండ్.గత మూడు రోజులుగా మొంథా తుఫాను వలన ఎడతెరపి లేని వర్షాలు కురిసి మండలంలో విపరీతంగా పత్తి, మొక్కజొన్న,మిర్చి,వరి పంటలకు నష్టం జరిగిందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఆధ్వర్యంలో సింగరేణి మండలం టేకులగూడెం పోలంపల్లి పేరేపల్లి మాదారం తదితర గ్రామాలలో పంట నష్ట సర్వేలను చేయడం జరిగింది.అనంతరం సింగరేణి మండలం తహసీల్దార్ కు వ్యవసాయ అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లో మొంథా తుఫాన్ వలన విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక పంటలు ధ్వంసం అయ్యాయన్నారు.పత్తి, మొక్కజొన్న, తడిసి మొక్కలు వస్తున్నాయన్నారు. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొక్కలు వచ్చి నల్లబారుతుందన్నారు. కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు. మొక్కజొన్న, మిరప తోటలు,వరి పంట తీవ్రంగా ధ్వంసం అయిందన్నారు. మిరప తోటలు అధిక వర్షాల వలన నీరు నిలిచి నీరుబిచ్చుపడి, ఊటబెట్టి మిరప చెట్లు చచ్చిపోతున్నాయన్నారు.గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు.ప్రభుత్వం,ప్రభుత్వ యంత్రాంగం,అధికారులు,వ్యవసాయ శాఖ వారు,ఉద్యానవన శాఖ వారు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వేలను నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.తడిసిన పత్తి, మొక్కజొన్న,వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. మధ్య దళారీ దోపిడీని అరికట్టాలన్నారు. అన్ని మండలాలలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హాజరైన ప్రతినిధులు సిపిఎంఎల్ మాస్ లైన్ సింగరేణి కామేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్,అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ టి యు సి ఐ సంయుక్త మండలాల కార్యదర్శి ధరావత్ సక్రుఏఐయుకేఎఫ్ డివిజన్ నాయకులు పులకాని సత్తిరెడ్డిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు రావుల నాగేశ్వరరావు, గుమ్మడి ఎర్రయ్య తేలు సోనీ రామారావు రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం





తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండలంలోని మార్కెట్ యార్డులో ఏసీబీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పాల్గొని ప్రసంగించారు ప్రజల కోసం ప్రాణాలిచ్చి.. విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని పోలీసు వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం నుండి స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఆహ్వానం మేరకు, మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువకులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, వివిధ పార్టీల ప్రముఖులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

# సింగరేణిలో ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 21)మాజీ దివంగత ప్రధానిఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ఇందిరాగాంధీ ప్రాణాలర్పించారన్నారు. దేశ రక్షణ, అభివృద్ధికోసం దృఢమైన నిర్ణయాలు తీసుకొని ఉక్కు మహిళ మహిళగా పేరుగాంచారన్నారు. గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయం, 20 సూత్రాలంటి విప్లవాత్మక చర్యలు చేపట్టి దేశాభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్,కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్,పొలగాని శ్రీనివాస్,ఎండీ.హనీఫ్, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు,షఫీ, మసీద్‌పాషా, అజ్మీరనాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంచనాలు కాదు పరిహారమివ్వండి

## -రైతులను తీవ్రంగా నష్టపరిచిన అతివృష్టి
## -రైతు సంఘం సమావేశంలో బాగం



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

రైతాంగం దెబ్బతిన్న ప్రతిసారి పంటల నష్టపరిహారం అంచనా వేయడం వరకే పరిమితమవుతున్నారని పరిహారం పరిహాసంగా మారుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రకృతి విపత్తు ఏర్పడిన ప్రతిసారి పాలకులు పంటల అంచనాలంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్య -అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ ఈ ఏడాది అతివృష్టి రైతులను తీవ్రంగా నష్టపరిచిందన్నారు. మొన్నటి వరకు అతివృష్టి కారణంగా మెట్ట పంటలైన పత్తి, అపరాలు, ఉద్యానవన పంటలు దెబ్బతినగా మొంథా తుఫాన్ కారణంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎకరాకు రూ.30వేల పైబడి పెట్టుబడులు పెట్టారని తీరా కోతకు వచ్చే సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పూర్తిగా నేలవాలిందన్నారు. భారీ వర్షాల కారణంగా నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. పెట్టుబడులు పెరిగి దిగుబడులు తరిగి రైతులు నష్టపోతున్నారని ప్రకృతి సైతం రైతులపై పగబట్టినట్లుగా ఉందని హేమంతరావు తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించగానే నష్టం అంచనాలను వేస్తున్నామంటూ పాలకులు ప్రకటనలను జారీ చేస్తున్నారని కాని పరిహారం మాత్రం అందించడం లేదన్నారు. గడిచిన రెండేళ్లలో పలుమార్లు ప్రకృతి విపత్తులు -సంభవించాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది పత్తి రైతులను ఆదుకోవాలనే డిమాండ్ డిమాండ్గానే మిగిలిందని ఇప్పుడు వరి రైతులకు ఆ పరిస్థితి తీసుకు రాకుండా వెంటనే పరిహారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతించిన మున్నేరు బాధిత కుటుంబాలకు అన్నప్రసాదాలు అందిస్తున్న తోట కుటుంబం!

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్





తుఫాను ప్రభావంతో ఎగువన కురిసిన అతి భారీ వర్షాలతో ఖమ్మం నగరం లోని మున్నేరు సుమారు 27 అడుగుల ఉధృతి పరివాహక ప్రాంత ప్రజల నివాస గృహాలను అల్లకల్లోలం చేసిందని గత సంవత్సరం కురిసిన వర్షాలతోనే సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ మా జీవితాల్లో మరలా ఈ పెను తుఫాను భయాందోళన కలిగించిందని రోధిస్తున్న ఆ ప్రాంత ప్రజలకు ధైర్యం చెప్పి మీకు నేనున్నానని భరోసా ఇచ్చి పుట్టెడు దుఃఖంతో ఇంట్లో పొయ్యి కూడా వెలిగించుకోక ఆకలితో అలమటిస్తున్న ఆ కుటుంబాలకు గత రెండు రోజుల నుంచి మూడు పూటల అన్న ప్రసాదాలు అందిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్ బాబా, రవీందర్, సంపత్, మాధవరావు, మహేష్, మధు, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి - డి.వై.ఎస్.ఓ




ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్




గాయత్రీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రఘువాపురం గ్రామం చింతకాని మండలం నందు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సునీల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు . చివరి రోజు గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు . డ్రగ్స్ , మహిళ సాధికారత , మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాల పై పోస్టర్ పెయింటింగ్ ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించారు . అనంతరం ముగింపు సభలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని , ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్న కూడా సేవ కార్యక్రమాలు మరువకూడదన్నారు . సమాజంలోని రుగ్మతలను మార్చగలిగే సామర్థ్యం యువతకు మాత్రమే ఉందన్నారు . ప్రత్యేక శిబిరంలో పాల్గొని ఉత్తమ వాలంటీర్ గా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు . జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఏ పని చేసిన విజయ సాధిస్తారు అనడానికి ఈ క్యాంప్ నిదర్శనమన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు మాధవరావు , గ్రామ మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు , కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్ కుమార్ , డైరెక్టర్ సీతారామయ్య , కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ జయప్రద కళాశాల అధ్యాపకులు ఉమా శంకర్ , ఉపేందర్ , శ్రీనివాస్ , నరసింహా రావు , సౌమ్య , జ్యోతి , నాగమణి , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు .

## ఇందిరా గాంధీ సేవలు మరవలేనివి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివి అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతి ని నిర్వహించారు. చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు, భద్రయ్య, బాబురెడ్డి,జెర్రిపోతుల సత్యనారాయణ,పాకనాటి కన్నారెడ్డి, గరిడేపల్లి రామారావు,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం గ్రామంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్, గోపయ్య,బ్రహ్మం, రాజబాబు,లక్ష్మణావు, పానకాలు,చంద్రావు, నాగయ్య పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను పెనుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ రూసఫ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జినుగు రత్నాకర్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వరరావు, అధ్యాపకులు ప్రవీణ్ కుమార్, తిరుమలయ్య, కాసారావు, దుర్గ, శేషగిరిరావు, భాస్కర్, హరీష్ బాబు, సుప్రియ, శైలజ, మీనా, మోహన్ బాబు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని పెనుబల్లి తహసీల్దార్ వద్ద రైతులు వేడుకున్నారు. పెనుబల్లి మండలంలోని గట్టుగూడెం, లింగగూడెం గ్రామానికి చెందిన తుడుం దెబ్బ, గిరిజన రైతులు శుక్రవారం మొంథ తుఫాన్ బీభత్సానికి పత్తి వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోతు తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి తెల్లం సురేష్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గిరిజన నాయకులు కొరస రాము, మడకం రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



స్థానిక విద్యుత్ వినియోగదారులకు శనివారం సరఫరా కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నేలకొండపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి లోని ఫీడర్లలో చెట్టు కొమ్మలు కొట్టటం కొరకు విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు తెలిపారు.కావునా విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

# నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ పరిధిలోని ఫుట్ పాత్ పైఉండే షాపులతోపాటు, బోరబండ, నందానగర్, ఎర్రగడ్డ, యూసుఫ్ గూడ, రహమత్ నగర్, శ్రీ నగర్ కాలనీ లోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని, నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. అంతకుముందు ఖమ్మం జిల్లా కు చెందిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ మాత్యులు వాకాటి శ్రీహరి, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రచారం చేసే నాయకులకు దిశా నిర్దేశం సూచించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, ఇక్కడ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం గారికి ఉన్న సత్సంబంధాలు వల్ల గెలుపు నల్లేరుపై నడక లాగా ఉందని తెలిపారు. నవీన్ యాదవ్ ఎలాగైనా గెలుస్తారని ఊహించిన ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక సిట్టింగ్ స్థానాన్ని ఎక్కడ చేజార్చుకుంటావేమో అని అనవసరపు అబద్ధపు ఆరోపణలతో ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీగా ప్రచారం చేస్తున్నారు. పార్టీలపరంగా అభివృద్ధి పరంగా ఎదుర్కోవడం చేతకాక బీసీలను, యాదవులను కావాలని దురుద్దేశంతో అవమానించడం ఇది ప్రతిపక్షాల అహంకారాలకు నిదర్శనమని, చాలా దురదృష్టమని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీలలో ఉన్న యాదవులు రాజకీయాలను పక్కకు పెట్టి ఐకమత్యంతో నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని, ప్రతిపక్షాల పార్టీలలో ఉన్న యాదవ బిడ్డలు నవీన్ యాదవ్ ను దూషించే ప్రయత్నాలను అడ్డగి



ంచాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి యశ్వంత్ చారి, హేమంత్ అజ్జు, మెరియా, దేగల రాజు యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జి నక్క మహేష్, తేలు పద్మ,ఇల్లందు నియోజకవర్గ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా నాయకులు పుట్ట ఉపేందర్, జన్నారం మండల అఖిలభారత యాదవ మహాసభ నాయకులు వరదబోయిన నరసింహా రావు, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్, మల్లికార్జున రావు యాదవ్, రామకృష్ణ, బన్నీ యాదవ్, చెన్ను వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల

## ప్రిన్సిపల్ సరాబూ శ్రీనివాసరావు- పదవీ విరమణ వీడ్కోలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరాబూ శ్రీనివాసరావు.శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థినులు గ్రామస్తులు గ్రామ పెద్దలు అందరు కలిసి పదవి విరమణ పొందిన కళాశాల ప్రిన్సిపల్ సరాబూ శ్రీనివాసరావును ను కళాశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ సరాబూ శ్రీనివాసరావు 1988వ సంవత్సరంలో ఎమ్మెల్టి కోర్సులో పార్ట్ టైం లెక్చరర్ గా ఉద్యోగం పొంది అంచలంచెలుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగి ఈరోజు అయనా పదవీ విరమణ పొందుతున్నారని అన్నారు. అయినా సుమారు 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో మంది విద్యార్థులు విద్యార్థులను విద్యాబుధుల నేర్పి ఉన్నత స్థాయిలో విద్యను అందించి ఎందరో మంది జీవితాలను వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. జిల్లాలలో పలు కళాశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఎందరో మంది విద్యార్థులు విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ విద్యా చదువు యొక్క విలువను తెలియజేసిన మహానుభావుడు సరాబూ శ్రీనివాసరావు అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది



సహజమని ఉపాధ్యాయ వృత్తిలో నేటి విద్యార్థిని విద్యార్థులను రేపటి మంచి పౌరులుగా తీర్చించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని పలువురు గ్రామ పెద్దలు అన్నారు. సరాబూ శ్రీనివాసరావు గత ఎనిమిది సంవత్సరాలుగాపిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తూ అందరితో కలుపు మెలుపుగా ఉండి మంచి ఉపాధ్యాయుడుగా మీరు ప్రఖ్యాతులు సంపాదించారని ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అష్టైశ్వర్యాలతో శేష జీవితాన్ని సుఖశాంతులతో గడపాలని భగవంతుని యొక్క సర్వ ఆశీస్సులు ఆయన పైన ఆయన కుటుంబం పైన ఉండాలని వేడుకోవడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో పిఆర్సి కమిటి రిపోర్ట్ అమలు చేయాలి..ఎస్కే.రంజాన్

## -ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలి.

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర రెండో పిఆర్సీ కమిటి రిపోర్ట్ స్వీకరించి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్ కోరారు.మండల పరిధిలోని పెద్దమునగాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నేపల్లి విజయలక్ష్మి పదవి విరమణ మహోత్సవం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రానికి ఈటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రంజాన్ పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ ధర్మంలో 35 సంవత్సరాలు పాటు సర్వీసులో ఉండి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు మార్గ సూచనలు చేశారని అన్నారు. విద్యార్థులతో పాటు పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడి అదేవిధంగా ఉపాధ్యాయుల సంఘం పనిచేస్తూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కు సపోర్టు చేసేరని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న బిల్లులను ఐదు డే లను వెంటనే విడుదల చేయాలని అర్హత పరీక్షను 2017 సంవత్సరం లోపు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని



ఆయన కోరారు. అంతేకాకుండా ఉద్యోగ విరమణ అనంతరం వెంటనే పెన్షన్ బెనిఫిట్స్ లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు చిలుకూరు వీరస్వామి కోశాధికారి ఏ నాగేశ్వరరావు సీనియర్ కార్యకర్తలు, చింతకాని మండల ప్రధాన కార్యదర్శి తోటకూర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరూస్తున్న కేంద్ర ప్రభుత్వం

## -కారేపల్లి ఏఐటీయూసీ అవిర్భావ దినోత్సవం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 31)కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చటాౖలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకఅష్ణ అన్నారు. ఏఐటీయూసి 106వ అవిర్భావ దినోత్సవాన్ని కారేపల్లి క్రాస్ రోడ్,సీతారాంపురం,మాదారం డోలమైట్ మైన్స్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా రావి శివరామకఅష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు ద్వారా కార్మిక హక్కులకు భంగం వాటిల్లుతుందని కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కులను పూర్తిగా కోల్పోతారన్నారు. కార్మిక సంఘాలనే లేకుండా చేయటం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పే కుట్ర జరుగుతుందన్నారు. మాదారం డోలమైట్ ప్రయివేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిందేనన్నారు.కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి అసంఘటిత కార్మికుడికి రూ.26వేలు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఆటో కార్మికులు రాష్ట్రంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని వారి సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ,జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు మండల సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి భూషయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు,వడ్డే వెంకటయ్య, ఏఐటీయూసీ నాయకులు బమ్మల కఅష్ణ,అమీర్, జానీ, బట్టు శ్రీనివాస్, చిప్పలపల్లి సాగర్, చిలుముల వీరయ్య, జి.రవి, కంసాని ఉపేందర్, ఎస్ కఅష్ణమూర్తి, వై శ్రీను, రేఖ ప్రసాద్, సందీప్, బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన శానిటేషన్ సిబ్బంది

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**





ఇటీవల సంభవించిన మోద తుఫాన్ ప్రభావంతో ఖమ్మం మున్నేరు లోతట్టు ప్రాంతాలు జలమయమై ఆ ఇళ్లల్లో చేరిన పారిశుధ్యాన్ని ఖమ్మం కార్పొరేషన్ సిబ్బంది శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పాశు ధ్యపనులు చేపట్టారు. సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య ఆధ్వర్యంలో మోతీ నగర్ గ్యాస్ గౌడన్ తదితర ప్రాంతాలలో తుఫాను ప్రభావంతో ఇళ్లలో చేరిన బురదను చెత్తాచెదారాన్ని ఆ ప్రాంతాల్లో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను స్పెషల్ డ్రైవ్ ద్వారా తొలగించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

**-తేమ పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలి**
**-రూ.30వేల పరిహారం అందించాలి.. సీపీఐ(ఎం) నేత మూడ్ శోభన్**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 31)తుఫాను ప్రభావంతో నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి మండలంలోని ఉసిరికాయలపల్లిలో తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. నష్టపోయిన రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. రూ. వేలాది పెట్టుబడి పెట్టిన రైతులు పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థికంగా నష్టం పోతున్నారన్నారు. పత్తి చెట్టుమీదని తడిసి ముద్ద అయిందని, వరి నెలబారిన పడిరదని తెలిపారు. రైతు ఎకరాకు రూ. 30వేల నుంచి రూ.40 వేల పెట్టుబడి పెట్టారని వారికి తీరని వ్యధను తుపాన్ తీసుకవచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి పంట నష్టాన్ని అంచనా వేయించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.30 వేల పరిహార అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన పత్తి, ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటి సభ్యులు వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజవత్ చందర్, దాసరి సైదులు, భూక్యా వీరు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు ఆదర్శం







ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఖమ్మం రూరల్ మండలంలో "పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకుని ఖమ్మం రూరల్ లో ఏసిపి తిరుపతిరెడ్డి ,సిఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ వజ్ర సంకల్పం తో అప్పట్లో రాజుల పాలనలో ఉన్న సుమారు 562 స్వతంత్ర రాజ్యాలను భారత్‌లో విలీనం చేసి దేశ ఏకీకరణకు కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆటంకాలెన్ని ఎదురైనా తన వాళ్లే తనకు పెను సవాళ్లు విసిరినా మొక్కవోని దీక్షతో దేశం కోసమే పనిచేసిన ప్రజల మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ మహనీయుడని. భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించిన మహనీయుడు అని, నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రతకు పటేల్ చేసిన కృషి వలన ఆయనకు ఉక్కు మనిషి అనే బిరుదు లభించిందని భిన్న జాతులు, భాషలు, భౌగోళిక పరిస్థితులు ఉన్నా దేశాన్ని సమైక్యంగా ఉంచిన పటేల్ కృషి చిరస్మరణీయం అని ఆయన కొనియాడారు. అనంతరం పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలతో ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ రాజు ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎస్ఐలు - రాయుడు, హరికృష్ణ, రాజారాం, కానిస్టేబుల్స్, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి, భూకే సురేష్ నాయక్, చారి, పొన్నకంటి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొడ్డు వెంకటేష్, జీన్నెక ఉపేందర్, మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-తెలంగాణ హమాలీ - మిల్ వర్కర్స్ యూనియన్(IFTU)రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి.**



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐ.ఎఫ్.టి.యు అనుబంధ తెలంగాణ హమాలి-మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కుసారంగపాణి, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, హమాలీ యూనియన్ జిల్లా సహాయకార్యదర్శి కొప్పుల శ్రీనివాస్,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు నరాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శుక్రవారం ఇల్లెందు మండల పరిధిలోని ముకుందా పురం క్యాం సెంటర్లో ఏర్పాటు చేసిన ఏరియా హమాలీల జనరల్ బాడీలో వారు పాల్గొని మాట్లాడారు.నిత్యం బరువులు మోసే హమాలీల పట్ల పాలకులు చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు.స్వాతంత్రం వచ్చిందని చెబుతున్న పాలకులు ఏడు దశాబ్దాలు దాటిన కనీసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రేట్ల పెంపుదలకు వ్యాపారస్తులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ హమాలి%ం%మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు తొండల సర్వయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐలు ఉప్పలయ్య,పూణేం లక్ష్మణ్,చిత్తారి వెంకన్న,కోరం నాగేష్, జయరాం సురేష్, ఆంగోత్ నరేష్,మూతి కోటేష్,కల్తి రామ్మూర్తి,సనప రవీందర్,వజ్జ శ్రీకాంత్,కల్తి శ్రీకాంత్,లాకవత్ మోహన్, గుగులోత్ అజయ్, హమాలీలు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి మేడారపు వెంకటేశ్వర్లు సేవలు ప్రశంసనీయం..





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:

ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాదు ఒక మానవతా మూర్తిగా 16వ డివిజన్ ప్రజల కష్టాల్లో తోడున్న ప్రజల మనిషి కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు. మొంథా తుపాను ప్రభావం తో, ఖమ్మం జిల్లా తీవ్ర వర్షభావ పరిస్థితులను ఎదుర్కొంటూ ఎగువన కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మున్నేరు ఉగ్రరూపం దాల్చుతున్న పరిస్థితుల్లో స్థానిక 16వ డివిజన్ మున్నేరు పరివాహక కొత్త కాలనీ, పాత కాలనీ, దంసలాపురం ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అనుక్షణం స్థానిక ప్రజలతోనే ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ, తాను ఉన్నానంటూ ప్రజల గుండెల్లో ధైర్యం నింపుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, యువనాయకులు తుమ్మల యుగంధర్ సహకారంతో నీట మునిగిన ఇండ్ల కుటుంబాలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ..మిగిలిన ప్రాంతాలకు ప్రత్యక్షంగా పర్యటిస్తూ, ధన,తన,మత,పర బేధాలు లేకుండా ఒక సామాన్యుడిలా పేదల మధ్య తిరుగుతూ తానున్నాననే భరోసా కల్పించిన స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు తీరుకు ప్రజలు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేయడం గమనార్హం.

# గాయంతో ఉన్న కెవిపిఎస్ జిల్లా నేత మనోహర్‌ను పరామర్శించిన

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**
**-ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు**
**-సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పరామర్శ**



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

ఇటీవల బైక్ స్కిడ్ అయ్యి కాలుకు గాయమై ఇంటి వద్ద ఖమ్మంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ను సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారులి ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ గాయంతో బాధ పడుతున్న మనోహర్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజా పోరాటాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఆయన్ను పరామర్శించిన వారిలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్బాస్, %ఖ౯ూ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, ఏ జే రమేష్, %ఖ౯ూ% జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, వెంకట్, మందుల వెంకన్న, కుటుంబ సభ్యులు నందిపాటి పావని, గుజ్జునూరి సతీష్, స్వప్న, మర్రి బాబూరావు తదితరులున్నారు. తన ఇంటికి వచ్చి పరామర్శించిన రాష్ట్ర నాయకత్వానికి మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని, భారతరత్న,ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు.బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, టిపిసిసి నాయకులు శీలం ప్రతాప రెడ్డి,భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ బలూరి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి,నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, యరమల పూర్ణచంద్రారెడ్డి, పంబి సాంబశివరావు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తలపు రెడ్డి నాగిరెడ్డి,మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణరావు,కంచర్ల వెంకట నరసయ్య,షేక్ ఇస్మాయిల్,బనావత్ శ్రీను, యన్నం పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు,కోటపాటి పాండు రంగారావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, శీలం వెంకట్రామిరెడ్డి, మోగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి,బుర్ర నారాయణ,కర్నాటి సుధాకర్ రెడ్డి,బాలరాజు, ఇనపనూరి భాస్కర్, దేవరకొండ ప్రభాకర్, నంద్రు కిరణ్ కుమార్, కందుకూరు మోహన్ బాబు,దేవరకొండ మాణిక్యమ్మ,మేకల రమేష్, దేవరకొండ రవి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించిన మధిర ఉద్యాన అధికారి -ఏ. విష్ణు.

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



మధిర ఉద్యాన అధికారి ఏ విష్ణు ఎర్రుపాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రేమిడిచర్ల,రామపురం, కొత్తపాలెం గ్రామాలలో వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మిరప మరియు కూరగాయల పంటలైన మునగ పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట భూములలోనీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. పొలంలో ఉన్న అదనపు నీటిని వెంటనే తొలగించాలని,వరుసల మధ్యలో కాలువలు ఏర్పాటుచేసి నీరు త్వరగా బయటకు వెళ్లేలా చేయాలన్నారు.పడిపోయిన మొక్కలకు స్టేకింగ్ ఇవ్వాలన్నారు. అరటి, మిరప,టమోటా వంటి పంటల్లో మొక్కలు పడిపోతే,వాటిని మళ్లీ నిలబెట్టి కట్టలని సూచించారు.మిరప, టమోటా,దోసకాయల్లో ఆంత్రాక్నోజ్,ఆకు మచ్చలు,ఫలకుళ్లు వంటి రోగాలు వస్తాయి కావున ఆకు మరియు కాయ కుళ్ళు తెగులు నివారణ కు కాపర్ ఆక్సిక్లోరైడ్ (3 గ్రాములు) లేదా మాంకోజెబ్ (2 గ్రాములు) ద్రావణం పిచికారీ చేయాలన్నారు.వేరు కుళ్లు నివారణకు నీరు నిలిచిన చోట ట్రైకోడెర్మా , సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్ (10గ్రా/లీ) లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 (గ్రా/లీ)తో మొక్క పాదుల్లో పోయాలన్నారు.తామర పురుగులు,తెల్లదోమ వంటివి పెరుగుతాయని వేపనూనె మరియు ఇమిడాక్లోప్రిడ్ లేదా ఫిప్రోనిల్ అనే మందులు పిచికారీ చేయాలని తెలిపారు.

# 50 డివిజన్లో నమస్తే ప్రోగ్రాం

## -అవగాహన కల్పించిన కార్పొరేటర్ శరత్

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:



కేంద్ర ప్రభుత్వం పథకం నమస్తే ప్రోగ్రాం పై స్థానిక 50వ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఇనుము ద్వారా క్రయ విక్రయాలు జరుపుతూ జీవిస్తున్న చిరు వ్యాపారులు, పాత ఇనుము ప్లాస్టిక్ డబ్బాలకు ఉల్లిగడ్డలు వ్యాపారం నిర్వహిస్తున్న వారికి, పారిశుద్ధ్య పనులకు అవసరమయ్యే సెప్టిక్ ట్యాంక్ నిర్వహిస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న లోన్లపై స్థానికులకు అవగాహన కల్పించారు. సెప్టిక్ ట్యాంకు పనులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న వారికి పది లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని దానిపై సగం సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని వివరించారు. అదే విధంగా తోపుడుబండ్ల ద్వారా పాత ఇనుముకు ఉల్లిగడ్డలు మార్పిడి వ్యాపారం నిర్వహిస్తూ జీవిస్తున్న పేదలకు సైతం లక్ష నుండి లోన్ ఇవ్వడం జరుగుతుందని అందులో 50% సబ్సిడీ ద్వారా లభిస్తుందని వారి జీవనోపాధికి, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

# మిట్టపల్లి వారి నిశ్చయతాంబూలాలు

వైరా సూర్య ఆర్సి:-



మిట్టపల్లి వెంకటరమణ మధులత దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి వైదేహి నిశ్చితార్థ వేడుక మానాల వంశీ తో వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది మానాల రామకృష్ణారావు (లేటు) పద్మావతి దంపతుల కుమారుడు వంశీ తో నిశ్చితార్థం' శుక్రవారం ఉదయం 10 గంటలకు వైరా స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఇరు కుటుంబాలకు చెందిన వారు పూలు పండ్లు ఇచ్చిపుచ్చుకున్నారు నిశ్చితార్థ లగ్నపత్రికలను మార్చుకున్నారు. నవంబర్ 15వ తారీఖు శనివారం ఉదయం 11:29 నిమిషాలకు స్థానిక హరిహర సుత అయ్యప్ప క్షేత్రం శ్రీ శబరి గార్డెన్ నందు కళ్యాణ ముహూర్తం నిర్ణయించామని మిట్టపల్లి వెంకటరమణ మధులత వంశి మేనమామ మిట్టపల్లి సత్యంబాబు రాజ్యలక్ష్మి దంపతులు తెలిపారు.

ఈ నిశ్చితార్థ వేడుకల్లో వనమా విశ్వేశ్వరరావు మణి కుమారి దంపతులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి దంపతులు కట్టా కృష్ణార్జునరావు స్వరూప రాణి దంపతులు వజినేపల్లి చక్రవర్తి శశికళ దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు మిట్టపల్లి నాగి కృష్ణవేణి దంపతులు వనమా వెంకటేష్ నాగజ్యోతి రాయపూడి వెంకటేష్ రజిని దంపతులు మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ దంపతులు మిట్టపల్లి నాగేశ్వరరావు అనురాధ దంపతులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతులు మరియు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు కొల్లా రాంబాబు మిట్టపల్లి రాఘవరావు పెనుగొండ ఉపేందర్ రావు అనుమోలు భాస్కరరావు చంద్రం నంబూరి రామారావు నంబూరి శ్రీనివాసరావు రాచకొండ సాయి బాణాల వెంకటేశ్వర్లు మాదినేని లక్ష్మణరావు వనమా వెంకట మల్లికార్జునరావు సూతకాని జైపాల్ గజ్జల కృష్ణమూర్తి కాటేపల్లి రామకృష్ణ వేడుకల్లో పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు పై నడక

-:యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ యాదవ్



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు పై నడకేనని పాలేరు యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ యాదవ్ అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోర బండ,ఎర్రగడ్డ,యూసఫ్ గూడ,వెంగళరావు నగర్,ఓం నగర్ తదితర ప్రాంతాల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు చాలా అవసరం ఉందని తెలిపారు. .మూడు దఫాలుగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నా అభివృద్ధి మాత్రం జరుగలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని,అందుకే ఉచిత బియ్యం,మహిళలకి ఉచిత బస్ ప్రయాణం,500 కే గ్యాస్,ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష బిఆర్ఎస్,బిజెపి లు లోపాయకారి ఒప్పందం కుదుర్చుకుని అనైతిక పొత్తుకు తెరలేపారని,అయినప్పటికీ నవీన్ యాదవ్ గెలుపు ను ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్,పల్లెబోయిన శ్రీను,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలంది ంచారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**



పి. వెంకట లక్ష్మి, ASI, పి. జేవియర్, ASI, బి. వెంకట రామారావు, ASI, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీ నర్సయ్య, RI కామరాజు పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పాత లింగాల చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టండి

## -రైతులకు నష్టం వాటిల్లకుండా చూడండి..
## -అధికారులను ఆదేశించిన శాసన సభ్యులు కోరం కనకయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని పాత లింగాల చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని పాత లింగాల చెరువుకట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ఈ చెరువు కట్ట క్రుంగటం జరిగిందని కట్టను తక్షణమే మరమ్మతులు చేపట్టి చెరువు క్రింద రైతులకు నష్టం వాటిల్లకుండా చూసే విధంగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మండలంలో ఇరిగేషన్ అధికారులు అన్ని చెరువులు, కుంటలు పరిశీలించాలని ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# 50 డివిజన్లో నమస్తే ప్రోగ్రాం

## -అవగాహన కల్పించిన కార్పొరేటర్ శరత్



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం పథకం నమస్తే ప్రోగ్రాం పై స్థానిక 50వ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఇనుము ద్వారా క్రయ విక్రయాలు జరుపుతూ జీవిస్తున్న చిరు వ్యాపారులు, పాత ఇనుము ప్లాస్టిక్ డబ్బాలకు ఉల్లిగడ్డలు వ్యాపారం నిర్వహిస్తున్న వారికి, పారిశుధ్య పనులకు అవసరమయ్యే సెప్టిక్ ట్యాంక్ నిర్వహిస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న లోన్లపై స్థానికులకు అవగాహన కల్పించారు. సెప్టిక్ ట్యాంకు పనులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న వారికి పది లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని దానిపై సగం సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని వివరించారు. అదే విధంగా తోపుడుబండ్ల ద్వారా పాత ఇనుముకు ఉల్లిగడ్డలు మార్పిడి వ్యాపారం నిర్వహిస్తూ జీవిస్తున్న పేదలకు సైతం లక్ష నుండి లోన్ ఇవ్వడం జరుగుతుందని అందులో 50% సబ్సిడీ ద్వారా లభిస్తుందని వారి జీవనోపాధికి, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా

## -రక్తదాన శిబిరంలో రక్తాన్ని దానం చేస్తున్న
## -మంత్రి పొంగిలేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్
## -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తంబూరి దయాకర్ రెడ్డి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పాలేరు నియోజకవర్గ స్థాయి లో నేలకొండపల్లి మండలం మార్కెట్ యార్డులో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది.రక్తదాన శిబిరంలో సిపి,ఎసిపి ఆదేశానుసారం ముదిగొండ సీఐ మురళి పిలుపు మేరకు తల సేమియా బాధితుల కు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి.రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. రక్తదాన శిబిరం సందర్భంగా అన్ని రకాల గా సహకారాన్ని అందించిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కు ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, ఎస్సై సంతోష్,పోలీస్ వారి బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ స్థాయిలో వివిధ పార్టీల నాయకులు, సహాయ సహకారాలు అందించి విజయవంతం చేశారు.

# ఆస్తి కోసం కుటుంబాన్నే హతమార్చిన నిందితుడికి జీవిత ఖైదు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆస్తి కోసం కుటుంబాన్నే హతమార్చిన నిందుతుడు పిట్టల వెంకటేశ్వర్లు కు జీవిత ఖైదు శిక్ష విదిస్తూ సత్తుపల్లిలో గౌరవనీయులైన %ఎ×ాాజజీ%ఎం.శ్రీనివాస్ రావు గారు తీర్పు వెల్లడించారు.
**వివరాల్లోకి వెళ్తే...** తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లుకి తల్లి పిచ్చమ్మతో పాటు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. జల్సాలకు అలవాటుపడిన వెంకటేశ్వర్లు రెండేళ్ల కిందట మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని కట్టుకున్న భార్య పిట్టల దుర్గను హత్య చేశాడు. ఈ కేసులో కొంతకాలం జైలు జీవితం గడిపి ఆ తరువాత బెయిల్పై బైటికి వచ్చాడు. దుర్గ మరణాంతరం గోపాలపేటలోని నానమ్మ పిట్టల పిచ్చమ్మ వద్దే ఆమె మనవరాళ్లు నీరజ, ఝాన్సీ ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్రమంలో కన్నతల్లి నివాసం ఉంటున్న ఇంటిపై వెంకటేశ్వర్లుకు కన్నుపడింది. తన కొడుకు నేర ప్రవృత్తి గు రించి తెలిసిన పిచ్చమ్మ ఇద్దరు మనవరాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచనలో పడింది. దీంతో తన పేరిట ఉన్న ఆస్తిని తన మనమరాళ్ళ పేరు మీ ద మార్చాలని నిర్ణయించుకుంది. తల్లిపై కక్ష పెంచుకొని హత్యకు ప్రణాళిక రచించి 17.05.2024 న ముగ్గురుని హతమార్చాడు. కేసు విచారణ అధికారి -ఎన్. సాగర్ (సర్కిల్-ఇన్స్పెక్టర్),.Addl పబ్లిక్ ప్రాసిక్యూటర్ SK.అబ్దుల్ బాషా,అనుసంధాన అధికారులు -,కె.శ్రీకాంత్ ఎస్సై డి.నాగేశ్వరరావు HC, CDOs బి. హరిదాస్, హెచ్సి చెన్నారావు మరళీకృష్ణ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# చేపల వేటకు వెళ్లి గల్లంతైన శ్రీనివాస్ మృతదేహం లభ్యం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని పాత లింగాల పెద్ద చెరువు సమీపంలో వాగులోకి చేపల వేటకు వెళ్లి గురువారం గల్లంతైన గోవింద్రాల కు చెందిన భానోత్ శ్రీనివాస్ (30) మృతదేహం శుక్రవారం ఉదయం లభ్యం అయింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాత లింగాల పెద్ద చెరువు అలుగుపడటంతో గోవింద్రాలకు చెందిన భానోత్ శ్రీనివాస్ చేపలు పట్టేందుకు తన ఇంటి వద్ద నుండి బయలుదేరి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు వాగులో కాలు దారి గల్లంతయ్యాడు. గురువారం రాత్రి నుండి శుక్రవారం వరకు అతని ఆచూకీ కోసం పోలీసులు బంధువులు గాలించారు. మృతి చెందిన శ్రీనివాస్ పాత లింగాల గ్రామ వాగు సమీపంలో విగతజీవిగా పడి ఉన్నాడు. దీంతో పోలీసులు గ్రామస్తులు బయటికి తీసి పోస్టుమార్టానికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ రూరల్, భద్రాచలం టౌన్, మణుగూరు రూరల్, చంద్రుగొండ
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 01, నవంబర్ 2025

## గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలపడేందుకు
# చేపల పెంపకం దోహదం

- చేపల పెంపకంతో బహుళ ప్రయోజనాలు
- జలవనరులు నిత్యం సజీవంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలి
- ప్రతిఒక్కరు గ్రామీణ జలసంపద సంరక్షణకు కృషి చేయాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- సింగభూపాలెం చెరువులో 74100 చేపపిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే

2 లో..



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** గ్రామీణ ప్రజల ఆర్థిక వ్యవస్థ బలపడేందుకు చేపల పెంపకం దోహదపడుతుందని, సొసైటీలగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లోని చేపల చెరువులను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు రావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సుజాతనగర్ మండలం, సింగభూపాలెం చెరువులో మత్స్యశాఖ మంజూరు చేసిన 74100 చేపపిల్లలను శుక్రవారం అయన చెరువులో విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు జీవనాధారంగా నిలుస్తాయని, చేపల పెంపకం ద్వారా రైతులు, మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారని అన్నారు.

## వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో
# ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్
- వల్లభాయ్ పటేల్ ప్రతీ ఒక్కరికీ ఆదర్శం
- ఎస్పీ రోహిత్ రాజు

2 లో..






**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్బంగా జరుపుకునే జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు,స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహితున్న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# వందేళ్ళ ఉత్సవం
## అట్టహాసంగా జరుపుకుందాం

- కమ్యూనిజం అజరామరం మరో వందేళ్లయిన ఇదే స్ఫూర్తి
- డిసెంబర్ 26న ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా




2 లో..

## పటేల్ స్ఫూర్తితో యువత
# యువత కృషి చేయాలి

- గిరిజన యువతకు వృత్తి శిక్షణతో ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రత, అభివృద్ధి దిశగా యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో "సర్దార్ 150 ఐక్యత పాదయాత్ర" కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ పత్రికా సమావేశం నిర్వహించారు.



# పటేల్ స్ఫూర్తితో యువత యువత కృషి చేయాలి



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ సంస్థ సమన్వయంతో దేశవ్యాప్తంగా సర్దార్ 150 ఐక్యత మార్చ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, దేశభక్తి భావనలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులలో ఐక్యతా స్ఫూర్తి పెంపొందించేందుకు వ్యాసరచన, వాదవివాదాలు, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని కలెక్టర్ వెల్లడించారు.దేశ అభివృద్ధిలోయువత భాగస్వామ్యాన్ని పెంపొందించి, జాతీయ నాయకుల త్యాగాలకు ఘన నివాళి అర్పించడం ప్రధాన ఉద్దేశమని అన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతా భావనలను పెంపొందించేందుకు ఈ దేశవ్యాప్త ఐక్యత పాదయాత్రలకు రూపకల్పన చేయబడిందని తెలిపారు.జిల్లా స్థాయిలో నవంబర్ 1 నుండి 15 వరకు మూడు రోజుల పాటు ఐక్యత పాదయాత్రలు, ఆరోగ్య శిబిరాలు, సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం పై ప్రసంగాలు, "ఆత్మనిర్భర్ భారత్" ప్రతిజ్ఞలు, సర్టిఫికేట్ ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన యువత వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా నషాముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా యువత మత్తు పదార్థాల వ్యతిరేకంగా ముందుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో ఇప్పటికే విస్తృత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.అనంతరం కలెక్టర్ జిల్లాలో విద్యార్థులను యువకులను ప్రోత్సహించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ.. విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో "విత్తన సేకరణ కార్యక్రమం" చేపట్టినట్లు తెలిపారు. అశ్వాపురం ఎంపీపీ పాఠశాల విద్యార్థులు 40 రకాలుగా 400 కిలోల విత్తనాలను సేకరించడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని పాఠశాలల్లో చేపట్టి, పర్యావరణ సంరక్షణకు విద్యార్థులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.మారుమూల గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఎన్ఎస్టీ సంస్థ ద్వారా ఫర్నిచర్ తయారీ రంగంలో మూడు నెలల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన ఎనిమిది మంది యువకులు ప్రస్తుతం రూ.15 వేల వేతనంతో ఆరు నెలల అప్రెంటిస్‌షిప్ పొందుతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 30 ఏళ్ల వయస్సు గల నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి రెండవ విడత శిక్షణ కార్యక్రమానికి అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు, శిక్షణ సమయంలో వసతి, భోజనం, రిజిస్ట్రేషన్ సౌకర్యాలు ప్రైవేటు సంస్థల సహకారంతో ఉచితంగా కల్పించబడతాయని తెలిపారు. మొదటి విడతలో గిరిజన యువకులకు ప్రాధాన్యత ఇచ్చినట్లు, రెండవ విడతలో కూడా వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, ఇతర అర్హులైన యువత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వారికి కూడా విడతల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా యువత వృత్తి నైపుణ్యంతో స్వయం ఆధారంగా నిలబడి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అలాగే జిల్లా ప్రజల ఆర్థిక అభివృద్ధికి చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం వంటి యూనిట్లు ఫలితవంతంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి యూనిట్లను మరింత మంది స్థాపించి ఆర్థికంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.అనంతరం ఐక్యత ర్యాలీ కి సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అన్వేష్ చింతల డిప్యూటీ డైరెక్టర్, మేరా యువభారత్,మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, జిల్లా క్రీడా శాఖ అధికారి పందమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ళ ఉత్సవం అట్టహాసంగా జరుపుకుందాం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం కేంద్రంగా జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ శాతాబ్ది ఉత్సవాల ముగింపు ఉత్సవాన్ని అట్టహాసంగా జరుపుకుందామని, డిసెంబర్ 26న ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ పాల్వంచ పట్టణ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ శత వసంత ఉత్సవాలకు 5 లక్షల మంది ప్రజలతో పాటు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు తరలిరానున్నారని తెలిపారు. ఖమ్మం వేదికగా జరిగే ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలను ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ చరిత్రను వివరించాలని సూచించారు. కమ్యూనిస్టుల పని అయిపోయింది అని అంటున్న వారి నోళ్లు మూతపడేలా ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ వేడుక ఉండబోతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు రాజ్యాలు వస్తున్నాయని, ప్రజలు పాలకులు సైతం కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకు సాగితే రాజ్యాధికారం చేపడతామన్నారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమన దిశగా ముందుకు సాగాలని, యువత పెద్ద ఎత్తున రాజకీయాలకు వచ్చి నూతన శకానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందని చెప్పారు. శత వసంత ఉత్సవాల జయప్రదంకోసం లక్ష్యాలను సభ్యులకు నిర్దేశించారు. సిపిఐ నూరేళ్ల ముగింపు ఉత్సవం విశేషాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, డి చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, ఎండీ అస్లాం, ఉపేంద్ర చారి, ఎస్ఏ రెహమాన్, ఉప్పుశెట్టి రాకేష్, కరీం, మల్లేష్, వాడే లక్ష్మి, గాలి పద్మ, దాసరి లక్ష్మి, బిక్కులాల్,జి సత్యనారాయణ, వెంకన్న, బాలాజీ, రామారావు, సంజీవరావు, సర్వయ్య, రామకృష్ణ, కృష్ణ, రామారావు, రవి, కిరణ్, వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అవుతున్న కార్మికులు శేష జీవితం సంతోషంగా గడపాలి



**- పదవి విరమణ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5గనిలో సుదీర్ఘ కాలం పనిచేసి రిటైర్మెంట్ అయిన కార్మికులు కన్నయ్య బ్యాంక్స్ మెన్, అక్టర్ పాషా శేష జీవితం ఆయురారోగ్యాలతో జీవించాలని గనిమేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఐఎన్.టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్ లు ఆకాంక్షంచారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రిటైర్మెంట్ అవుతున్న కార్మికులకు ఎండీ.రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్.టీయుసి యూనియన్ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎండీ.రజాక్ మాట్లాడుతూ సింగరేణి కంపెనీలో సుదీర్ఘ కాలం పనిచేసి రిటైర్డ్ మెంట్ అవుతున్న కార్మికులు శేష జీవితం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వరరావు, సీతారామరాజు, చిలక రాజయ్య, టీ.నాగార్జున, వి.రాహుల్, నామాల శ్రీనివాస్, భూక్య శ్రీరామ్, వల్లలా సాంబమూర్తి, కొమ్ము సాంబయ్య, ఎన్.శంకర్, వై.శంకర్, హుస్సేన్, అఖిల్, రామ్మోహన్, గట్టు శ్రీనివాస్, సాయి సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలపడేందుకు చేపలపెంపకం దోహదం



ప్రతి చెరువు సజీవంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు తమవంతు భాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. చేపలపెంపకం ద్వారా ఆర్థికాతోడ్పాటు మాత్రమే కాకుండా వాతావరణ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్థానిక మత్స్యకార సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. చెరువుల సంరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని విస్తరించాలని, ప్రభుత్వం, అధికారులు చేపల ఆహారం, విత్తనాల సరఫరాపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రజా భాగస్వామ్యంతో చెరువులను అభివృద్ధి అభివృద్ధిచేసి స్థిరమైన ప్రగతి సాదించేందుకు శాక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మత్యశాఖ జిల్లా అధికారి అహ్మద్ ఇంతియాజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, వివిధశాఖల అధికారులు కిషన్, బి శ్రీనివాస్, రాయల నాగేశ్వర్రావు, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, మత్యసొసైటీ నాయకులు బానోత్ సూర్య, పిట్టల శైలు, పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో ముందుకు సాగాలి

సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాలు దేశాన్ని, దేశ ప్రజలను ధైర్యంగా ముందుకు నడపటంలో ఎంతగానో తోడ్పాడ్డాయని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో సంస్థానాలను విలీనం చేసి ప్రజలంతా ఐకమత్యంతో జీవించేలా ఆయన చేసిన కృషికి చిహ్నంగా ఆయన పుట్టిన రోజున ఇలాంటి కార్యక్రమాలను ఎల్లప్పుడూ కొనసాగించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడటంలో మనం ఉక్కుమనిషిగా పిలుచుకునే సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా భారతదేశంపై జరుగుతున్న కుట్రలను త్రిప్పి కొట్టడంలో భారతీయులందరూ సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మన దేశం తిరుగులేని శక్తిగా ఎదగాలంటే యువత ప్రతి ఒక్కరూ తమ ఆలోచనలు దేశానికి ఉపయోగపడే విధంగా మలచుకుని తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను కూడా ఈ నెల 21 నుండి శుక్రవారం వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు స్థానికులు, విద్యార్థులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్పీ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, 6వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, కొత్తగూడెం సబ్ డివిజన్లోని ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హత్యా రాజకీయాలను ఖండించండి

- సామినేని రామారావు హంతకులను కఠినంగా శిక్షించాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య ను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. శు క్రవారం మంచికంటి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింతకాని మండలం. పాతర్లపాడు గ్రామానివాసి రైతు సంఘం రాష్ట్ర నాయకుడు, సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావు దారుణ హత్య కు గురైయ్యరన్నారు. హత్యా రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా రాజకీయాలు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో సిపిఎం ను ఎదుర్కోలేక కాంగ్రెస్ అనుచరులు పక్కా ప్లాన్ ప్రకారం హత్యకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. హత్యలతో సిపిఎం విప్లవ రాజకీయాలను అడ్డుకోలేరని, హంతకులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మదిర ఎమ్మెల్యే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హంతకులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సామినేని రామారావు మృతికి సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఘన నివాళి అర్పించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,పట్టణ నాయకులు నందిపాటి రమేష్,జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవాలు

- మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు ప్రజలు





ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మూక మామిడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీర్ల అంకమ్మ తల్లి, పోతురాజు సింహవాహన, ఆలయ శిఖర, ప్రతిష్ఠా మహెూత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. బుధ గురు శుక్ర వారాలలో ప్రతిష్టా మహెూత్సవం అత్యంత వైభవోపేతముగా జరిగినట్లుగా ఆలయ యాజమాన్యం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మహెూత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు వేద పారాయణం, బింబశుద్ధి, గోపూజ, యాగశాల ప్రవేశము, గణపతి పూజా, ప్రతిష్టా సంకల్పం, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశన, మార్జన, దీక్షాధారణ, అఖండ స్థాపన, రక్షాబంధనము సర్వతోభద్ర మండపారాధన, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగం, వేదపారాయణం, మృత్సంగ్రహణం, అంకురారోపణము, అగ్నిప్రతిష్ఠాపన, అగ్నిమథనము, ఆవరణహెూమం, మూర్తి హెూమము, మూలమంత్ర హెూమాలు, నిరాజన మహామంత్ర పుష్పములు, గవ్యాంత పూజలు, మార్జనలు, గ్రామ ప్రదక్షిణ, గ్రామ బలిహరణ, వాస్తు పూజ, వాస్తు బలి, వాస్తు హెూమము, పర్యగ్నీకరణము, రక్షణ ధారణ, జలాధివాసం, క్షీరాధివాసం, పంచామృతాధివాసం, నీరాజన మంత్రపుష్పం, ధాన్యాధివాసం, శాంతి కుంభస్థాపన, వేదికార్చన, యాగశాలార్చన, కళాహెూమాలు, శాంతి, దిశాతత్యామ, సంధాన, అంగప్రత్యంగ హెూమాలు, పంచశయ్యాధివాసము, వస్త్రపుష్పాధి వాసము, చతుర్వేద స్వస్తి నీరాజన మంత్రపుష్పము, గవ్యాంత పూజలు, మార్జనలు, వేద పూజ, రత్నన్యాసము, నవపాషాణ స్థాపనం, యంత్ర బింబ ప్రతిష్ట ప్రాయశ్చిత హెూమాలు, మహాపూర్ణాహుతి, జీవన్యాసము, ప్రాణ ప్రతిష్టా, కుంభాభిషేకము, ప్రథమ దర్శనం, గోదృష్టి, పండిత మహదాశీర్వచనము, అవబృద చక్రస్థానము, కంకణ విమోచనము, పండిత సత్కారాలు, నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతిష్టా కార్యక్రమానికి పల్నాటి వీరాచార పీఠాధిపతులు శ్రీశ్రీ పిడుగు తరుణ్ చెన్న కేశ హాజరయ్యారు. ఆయన స్వహస్తాలతో ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మూడు రోజులు అమ్మ వారి సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మ శ్రీ కొదమ సింహం భరద్వాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఘనంగా "జాతీయ ఐక్యత దినోత్సవం"





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్న్యూస్)- శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ స్వీకరించారు. అనంతరం సిబ్బంది, విద్యార్థులు ఐక్యత ర్యాలీ నిర్వహించారు.చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ జి మధు మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఏకీకరణకు ప్రతీక. ఆయన విలువలను అనుసరించాలన్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కాపాడటంలో యువత భూమిక అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకైన పాత్ర వహించారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం అనంతరం దేశంలో 562 సంస్థానాలు విలినీకరణం చేయడంలో వల్లభాయ్ పటేల్ పాత్రను విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కార్మికులకు అండ,దండా ఏఐటీయూసీ అని సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామచందర్ అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్చందర్ మాట్లాడుతూ 106 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన సంఘం ఏఐటియుసి అని ఆనాడు వేట్టి చాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం ఐక్యంగా బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీగా లాజపతిరాయ్, ఎంఎన్ జోషి నాయకత్వంలో మొదటి మహాసభ జరిగిందని అన్నారు.నాటి నుండి నేటి వరకు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించుకొని కార్మికులకు పని గంటలు, వేతన ఒప్పందం, రక్షణ, ఇన్సూరెన్స్, పిఎఫ్ గ్రాడ్యుయేట్, ప్రమాద భీమా పథకం, పెన్షన్ స్కీం ఇలా అనేక కార్మిక చట్టాలను సాధించుకున్న చరిత్ర ఏఐటియుసిది అన్నారు.సుదీర్ఘ పోరాటాలు చరిత్రలు కలిగిన ఏఐటీయూసీలో ఉండడం గర్వ కారణం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జోగా నాగేంద్రబాబు, తేజావత్ మధు,ఈసం నరేష్, జాటోత్ భోజ్య, గుగులోత్ సోనీ, చింత దేవమ్మ, అరుణ, భారతి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

లక్ష్మిదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా భారత ఐక్యత కర్త, లోహ పురుషుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని త్రివేణి హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ ప్రధాన అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సర్దార్ పటేల్ భారత ఐక్యతకు చిహ్నం ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి ప్రతివిద్యార్థి అనుసరించాలన్నారు. "దేశ సమగ్రతను కాపాడటంలో పటేల్ పాత్ర అపారమైనది. మనమూ ఐక్యత, సేవా భావంతో ముందుకు సాగితేనే నిజమైన దేశభక్తులం అవుతమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నాటికలు, నినాదాలు ప్రదర్శించి ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, నారయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొని సర్దార్ పటేల్ సేవలను స్మరించారు.



# దేశ సమైక్యత సమగ్రతల కోసం నిత్యం పాటుపడిన మహోన్నత నేత ఇందిరమ్మ

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో**
**ఇందిరా గాంధీకి ఘన నివాళి**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- దేశ సమైక్యత సమగ్రతల కోసం నిత్యం పాటుపడిన మహోన్నత నేత ఇందిరమ్మ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉక్కు మహిళ,దేశ మాజీ ప్రధాని భారతరత్న, దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక దమ్మపేట సెంటర్ లో ఇందిరా గాంధీ విగ్రహానికి అయ్యప్ప నగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరా చిత్రపటానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గరీబి హటావో,బ్యాంకుల జాతీయం, రాజభరణాల రద్దు, 20 సూత్రాల లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతి కోసం పాటుపడిన ఇందిరమ్మ చిరస్మరణీయురాలని అన్నారు. ఇందిరమ్మ కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని అప్పుడే ఇందిరాగాంధీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు,సాదం రామకృష్ణారావు,బద్ది కిషోర్, ఎస్వీఆర్కే ఆచార్యులు,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,చెన్నూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,అగ్ని మండల భాస్కర్ ,కాపర్తి వెంకటాచారి,దారా చిరంజీవి,నల్లమల్ల సత్యం,డిష్ నాగేశ్వరరావు, గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి,ఎస్.కె చాంద్ పాషా,వాసుమల్ల సుందర్రావు, భూక్య గిరి ప్రసాద్,ఎస్కే గద్దర్ భాష, కటుకూరి శేఖర్,సందు ప్రభాకర్,కొత్తపల్లి రవి, మందా మురళి, సాంబయ్య, ఎస్కే మూన్య, పి వెంకటేశ్వర్లు,కే కిరణ్, సూర్యకిరణ్,యమ్మన మల్లికార్జున్, భాషబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా గీతాంజలి అవార్డు గ్రహీత, టెన్నిస్ స్టార్ లకు సన్మానం



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- పట్టణపరిధిలోని శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియంలో గురువారం టెన్నిస్ అసోసియేషన్ పాల్వంచ వారి ఆధ్వర్యంలో ఆశా గీతాంజలి అవార్డు గ్రహీత వై వెంకటేశ్వర్లు టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టెన్నిస్ స్ దిగ్గజంలకు సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం ఒలంపిక్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఏటీపీ గౌరవ సలహాదారులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ఆదివాసి సాధికారత -జీవనోపాధి లకు వారు అందించిన సేవలకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఆశా గీతాంజలి అవార్డును పొందారని తెలిపారు. క్రీడల్లో అన్నం ప్రతిభలకు గుర్తింపుగా ఇరువురిని శాలువాలతో సన్మానించుకోవడం జరిగింది. ఇరు వెంకటేశ్వర్లు సేవా, క్రీడా భావాలను పిల్లలు అవలంబించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సెక్రటరీ భాస్కరరావు, కోశాధికారి కబీర్దాస్, వంశీ, ఏటీపీ మెంబర్స్ కృష్ణారావు, సిఐ సతీష్ కోచ్ డానియల్ రాంబాబు, టెన్నిస్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి ఉత్సవాలు




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో భారత దేశ ఐక్యతకు ప్రతీకగా పేరుగాంచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ టి అరుణకుమారి సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని ఒకే జెండా కింద ఏకీకృతం చేయడంలో సర్దార్ పటేల్ పాత్ర అపారమని చెప్పారు. ఆయన దూరదృష్టి, దేశభక్తి, నాయకత్వ గుణాలు అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తదనంతరం కళాశాల ఇన్చార్జి పిడి పొట్ల పువ్వు శ్రీనివాసరావు విద్యార్థు లతో ఐక్యత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ధర్మారావు, కళాశాల అధ్యాపకులు డి రమేష్, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, డాక్టర్ తేజవత్ రమేష్, డాక్టర్ పవన్ బాబ్జి, బి రమేష్, కరీమా, విమల, హారిక, దీపిక, తేజస్విని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత సర్దార్ వల్లభభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-అదనపు కమాండెంట్ వెంకటేశ్వరరెడ్డి**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలకేంద్రంలోని 6వ బెటాలియన్ చాతకొండ లో కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడటంలో వల్లభాయ్ పటేల్ కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. అలానే స్వతంత్ర భారతదేశంలో సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఆయన కృషి మరవలేము అని అన్నారు అందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతినీ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిచేశారు. అలాగే ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకలలో ఎస్సయ్ రైట్టింగ్ కంపిటషన్లో మంచి ప్రతిభ కనబర్చిన త్రివేణి, జడ్పీ ఎస్ఎస్ చాతకొండ హై స్కూల్ విద్యార్థినులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ యాచ్.అబ్దుల్ రషీద్, యూనిట్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ పాండ్య, త్రివేణి స్కూల్ ,జడ్పీ ఎస్ఎస్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఏఓ,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం

పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)-పాల్వంచ బొల్లోరు గూడెంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో కెరియర్ గైడెన్స్ పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశానుసారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రతినెల రెండవ మరియు చివరి శుక్రవారంలో ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు వారి కెరియర్ గైడెన్స్ కి ప్రత్యేకమైన అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించి ఉన్నారు. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ప్రత్యేక అతిథులుగా హెచ్ డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ వెంకట్ రామ్, అసిస్టెంట్ మేనేజరు శ్వేతా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వారి కెరియర్ బిల్డప్ చేసుకొనుటకు మెలుకులను ఏరకంగా తమ చదువును సార్ధకం చేసుకోవాలో వివరించారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ తర్వాత ఏ ఏ చదువులు చదవాలి ఏ ఏ ఉద్యోగాలు చేయాలి ఏ చదువులు చదివితే ఏ ఉద్యోగం వస్తుందో విద్యార్థినిలకు వాటి మీద ప్రత్యేకంగా అవగాహన కలిగే విధంగా ప్రసంగించడం జరిగింది. మంచిగా చదువుతూ పదవ తరగతిలో మంచి మార్కులతోఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ,పాఠశాల ఉపాధ్యాయులు ఏ నగేష్, బి చెన్నారావు, కే సురేష్, బి కిషన్, డి అర్జున్ రావు,ఎం గంగ బి లలిత, కళావతి, పాల్గొన్నారు.



# కార్పోరేట్ శక్తులను తరిమికొడితేనే కార్మికవర్గానికి మనుగడ

-కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై శ్రామికులు తిరగబడాలి
-ఏఐటియుసి నేతృత్వంలో పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి
-పాల్వంచలో ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- దేశం నుంచి కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులను తరిమికొడితేనే కార్మికవర్గానికి, ప్రభుత్వరంగ సంస్థలకు మనుగడ ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్ పునరుద్ఘాటించారు. ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాల్వంచ పట్టణంలోని భవన నిర్మాణ, మున్సిపల్, పెయింటర్స్, హమాలీ, ఫుట్‌పాత్ కార్మికుల అడ్డాలు, అమరవీరుల స్మారక స్థూపాలు, సీపీఐ కార్యాలయంలో ఏఐటియుసి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఆవిర్భావ సదస్సులో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్పోరేట్ యజమానులకు అనుకూలంగా మార్పులు చేస్తూ శ్రామిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడులుగా చేసి కార్మిక హక్కులను హరిస్తోందని విమర్శించారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వరంగంలో నడుస్తున్న రైల్వే, బిఎస్ఎన్ఎల్, భీమా, విమానయాన తదితర రంగాలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టి లక్షలాది మంది కార్మికులను, ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చి రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వం ఆదాని, అంబాని లాంటి కుబేరులను మరింత కుబేరులుగా మార్చడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. కేంద్రంలో పన్ను విధానం వల్ల అనేక కంపెనీలు మూతపడి లక్షలాది కార్మికులు వీధినపడ్డారని, దినసరి కూలీలు, చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వ చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని, మూలవేతనంతోపాటు కరువు భత్యం చెల్లించాలని, సమాన పనికి సమానవేతనం, కాంట్రాక్టీకరణ రద్దు, కార్మికుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న వారికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగానికి సమగ్ర సంక్షేమ పోరాడి సాధించుకోవాల్సిన భాధ్యత అందుకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ నిరంకుశ పాలనలో కార్మికులు ఒకచోట గుమిగూడటానికి సైతం నిషేధం ఉన్న పరిస్థితిలో ఏఐటియుసి పోరాడి ట్రేడ్ యూనియన్ చట్టం 1926ను తొలి హక్కుగా సాధించిందని, నేడు కార్మికుడు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటియుసి త్యాగం, పోరాటం దాగి ఉందన్నారు. 106ఏండ్లుగా కార్మికులకు ఏఐటియుసి జెండా అండగా ఉందని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఏఐటియుసి అండగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా డి సుధాకర్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు వీ పద్మజ, నాయకులు డి చెన్నయ్య, వైఎస్ గిరి, బిక్కులాల్, కోరే కృష్ణ, శెట్టి చేరాలు, జి రవి, వెంకన్న, కృష్ణ, అల్లివెంకటేశ్వర్లు, సర్వయ్య, బిల్లా రంగయ్య, రాము, వెంకట్, బాబు, మహేష్, వెంకన్న, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

# తొలిసారి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

-వేదిక కానున్న ఏడూళ్ల బయ్యారం
-ఏజెన్సీ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపేందుకే జాతీయ స్థాయి క్రీడలు
-విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం పిలుపు





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం తొలిసారిగా రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వేదిక కానున్నదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మణుగూరులోని ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ -17 బాల,బాలికల పాఠశాలల కబడ్డీ పోటీలు ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేటాయించడం జరిగింది.ఈ పోటీలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడావేదికగా నవంబర్ 8, 9,10 తేదీలలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహి%శీ%చనున్నట్లు తెలిపారు .ఈ పోటీలలో ఉమ్మడి పది జిల్లాలు బాల బాలికల జట్లు పాల్గొంటాయన్నారు. ప్రతి జట్టులో 12 మంది క్రీడాకారులు కోచ్లు, మేనేజర్లు ఉంటారని.. సుమారు 300 మంది క్రీడాకారులు 100 మంది రెఫరీలు పాల్గొంటారన్నారు. ఈ పోటీలు ప్రో కబడ్డీ మ్యాట్ పై పగలు మరియు రాత్రి వేళల్లో ఫ్లడ్ లైట్ల వెలుతురులో జరుగుతాయని, ఈ పోటీలలో పాల్గొన నున్న క్రీడాకారులకు, అధికారులకు భోజనం, వసతి సౌకర్యాలను, పోటీల నిర్వహణ ఖర్చును కంది బాల్ రెడ్డి జ్ఞాపకార్థం కంది ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పినపాక మాజీ వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కల్పించబడతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల నుండి తెలంగాణ బాల, బాలికల జట్లను ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు.మళ్లీ ఇక్కడే ఏడూళ్ల బయ్యారంలోనే జనవరి 7 నుండి 11 వరకు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఏడూళ్ల బయ్యారమే వేదిక కానున్నదన్నారు. జాతీయ స్థాయికి ఎంపికయ్యే బాలికల తెలంగాణ జట్టు మాత్రం మహారాష్ట్రలోని అహల్య నగర్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొ%శీ%టుందని వివరించారు.ఉమ్మడి జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఏజెన్సీ మరియు గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెంలోని మారుమూల మండలమైన పినపాక మండలంలో జాతీయస్థాయి అండర్- 17 బాలుర పోటీలను కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పాయం ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పోటీలలో భారతదేశంలోని అన్నీ రాష్ట్రాల క్రీడాకారులు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల క్రీడాకారులు సుమారుగా 650 మంది పినపాక మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడూళ్ల బయ్యారంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు విచ్చేయుచున్నారన్నారు. ఈ పోటీలను చరిత్రలో నిలిచిపోయేటట్లుగా చాలా అంగరంగ వైభవంగా జరిపించడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటులు చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇలాంటి పోటీలు మారుమూల ఏజెన్సీ మండలాల్లో జరగడం వల్ల గ్రామీణ స్థాయి క్రీడాకారులలో ఆసక్తి పెరిగి వారు కూడా క్రీడారంగంలో రాణించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో పినపాక ఎంపీడీఓ .పి. సంకీర్త్, పీడీ వీరన్న, ఎం ఈ ఓ నాగయ్య, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి , మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షులు కూరపాటి సౌజన్య , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, కాటిబోయిన నాగేశ్వరావు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా ,లారీ యూనియన్ 14 టైర్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి , 12 టైర్ అధ్యక్షులు తూపుడి శ్రీను, మండల నాయకులు సుబ్బారెడ్డి , పాతూరి వెంకన్న, పాలమూరి రాజు,కె.మానస మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా ఏక్తా దివస్

-పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్
-ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు,ప్రముఖులు






మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- భారత తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మణుగూరు డిఎస్పీ నేతృత్వంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని(ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. దేశ వ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వాసవి సురక్ష బస్టాండు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వార్ 2 కె రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. దేశం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందించడానికి జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతి జ్ఞ చేయించారు. కార్యక్రమంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం సి ఐ లు నాగబాబు, వెంకటేశ్వర్‌రావు, అశోక్ రెడ్డి,ఎక్సైజ్ సి ఐ రాజారెడ్డి, ఎస్సైలు,పుర ప్రముఖులు, నేతాజీ వాకర్స్ ,సచిన్ వాకర్స్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

-రేణుక అక్షర మహిళా మండలి ఘన నివాళి



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆమె సేవలను స్మరించుకున్నారు ఇందిరా గాంధీ దేశ ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అర్పించారన్నారు. మహిళా సాధికారతకు మార్గదర్శకురాలుగా, ధైర్యసాహసాల ప్రతీకగా ఆమె ఎప్పటికీ గుర్తుండిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి షబానా , కోరి శ్యామల , దేరంగుల సుజాత ,రెడ్డిబోయిన రేణుక ,కన్నాపురం వసంత , కన్నాపురం శైలజ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, మాధవరెడ్డి, వెంకటాచారి, సౌజన్య దాకూరి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల నష్టంపై సర్వేచేపట్టి నివేదిక అందించండి

-పంటనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా
-రైతులకు జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి
-అధికారులు యుద్ధప్రాతిపదికన నష్టనివారణ చర్యలు చేపట్టాలి
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి క్షేతస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిని రైతులు నష్టాలఊబిలో కూరుకుపోయారని, పంటలు నష్టపోయిన దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని పలుగ్రామాల్లో శుక్రవారం అయన పర్యటించి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి గెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భారీ వర్షాలు, వదల కారణంగా జరిగిన పంటల నష్టంపై యుద్ధప్రాతిపదికన సర్వే చేపట్టి పూర్తి చేయాలనీ, నష్టనివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. అప్పులుచేసి సాగుచేసిన రైతులకు తగిన ప్రతిఫలం దక్కకుండా ఆర్ధికంగా దెబ్బతిన్నారని, జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, విద్యుత్ పునరుద్ధరణపనులు తక్షణమే పూర్తి చేయాలని, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన పేదలకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గపోరాటంలో ఏఐటీయూసీది అజరామర అధ్యాయం

-కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ సాధించిందే
-కార్మికుల హక్కులకోసం 106ఏండ్లుగా పోరాడుతుంది ఏఐటీయూసీనే
-చట్టాలను నిర్వీర్యంచేస్తున్న కేంద్రంపై కార్మికవర్గం తిరగబడాలి
-ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
జిల్లా కేంద్రంలో ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భారతదేశ కార్మికవర్గ పోరాట చరిత్రలో ఏఐటీయూసీది అజరామరమైన అధ్యాయమని, స్వాతంత్ర్య సమరంలోనూ, ఆ తర్వాత కార్మిక హక్కులకోసం సాగిన ప్రతి ఉద్యమంలోనూ ఏఐటీయూసీది ప్రముఖమైనపాత్ర అని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా పేర్కొన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా సంఘటిత, సంఘటిత కార్మిక అడ్డాలు, కార్మికవాడల్లో జరిగిన ఉత్సావాల్లో పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం, మున్సిపల్, ఆటో, భవన నిర్మాణ కార్మిక అడ్డాల్లో జెండాలు ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ ఏఐటీయూసీ లక్ష్యం కేవలం జీతాల పెంపు మాత్రమే కాదని, కార్మికుల గౌరవం, సామాజిక భద్రత, సమానత్వం సాధించడమేనని పేర్కొన్నారు. 106ఏండ్ల సుదీర్ఘమైన పోరాట చరిత్రలో కార్మికులకు అనేక హక్కులను సాధించిపెట్టడంతోపాటు సాధించుకున్న హక్కులను పరిరక్షించేది ఏఐటీయూసీనేనని అన్నారు. కార్మికుడు అనుభవిస్తున్న ప్రతి హక్కువెనుక ఏఐటీయూసీ పోరాటం, త్యాగం ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, హక్కులను, చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తూ, సవరిస్తూ శ్రామికులకు తీరని అన్యాయం చేస్తోందని, ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ పుట్టినరోజు కార్మిక వర్గం యొక్క ఐక్యతకు ప్రతీక అని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక ఉద్యమాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలని ఏఐటీయూసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్మికులు సంఘటిత శక్తితో పోరాడితే ఏ ప్రభుత్వమైనా తలవంచక తప్పదని, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక ధోరణిని ఎదుర్కోవడానికి కార్మికులను చైతన్యవంతం చేసేబాధ్యతను ఏఐటీయూసీ నిర్వర్తిస్తోందన్నారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెద్దాడు నగేష్, నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, జక్కుల గట్టయ్య, కె రాములు, కిష్టాఫర్, సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరరావు, కిష్టాఫర్, కృష్ణయ్య, మాచర్ల శ్రీనివాస్, కె నవీన్, నతగిరి లక్ష్మి, గుడిపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ





ఇల్లందు, సూర్య మేజర్న్యూస్)-సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను అక్టోబర్ 27 నుండి నవంబర్ 02 వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఇల్లందు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు వి. రమ ఆధ్వర్యంలో 'పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ' చేసారు. ఈ సందర్భముగా సేవ అధ్యక్షురాలు వి.రమ మాట్లాడుతూ అవినీతి రహిత నవభారత దేశనిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే "మా అందరి ఉమ్మడి బాధ్యత" దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి" అనే నినాదంతో సింగరేణి ముందుకు వేలుతోందన్నారు. సింగరేణిలో అవినీతిని అరికట్టె విధానంలో భాగంగా సింగరేణి సంస్థ నూతన ఒరవడులను అనుసరిస్తూ నగదు రహిత విధానం, సి.సి కెమెరాలు, కార్యాలయాలలో బయోమెట్రిక్ విధానాలను ప్రవేశ పెట్టిందన్నారు. అవినీతి అనేది సంస్థ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకి అని, ప్రతి ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు తన బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తించడం ద్వారా మంచి పరిపాలన సాధ్యమవుతుందన్నారు. పారదర్శకత, సమర్ధత, ధర్మబద్ధత వంటి విలువలను వృత్తి జీవితంలో పాటించడమే విజిలెన్స్ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు విద్యార్థులకు వ్యాసరచన పై పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా జాయింట్ సెక్రెటరీ కోమల, సేవా ట్రైనర్స్, దుర్గ, వాణి, సంధ్యారాణి, ఉమా చండీ, కావ్య, సౌజన్య, శాలిని, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్-అరుణల కుమార్తె వినీత-భార్గవ్ వివాహ వేడుక శుక్రవారం జరిగింది. ఈ వేడుకకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, 11వవార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, దేవిలాల్ నాయక్, మండల అధ్యక్షుడు శీలం రమేష్, రేణుక, జాఫర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్లు లలితశారద, కటకం పద్మావతి, నాయకులు నారాయణమ్మ, శీలం ఉమా, దేరంగుల పోశం, గాజీ, సోషల్ మీడియా, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, హరిప్రసాద్, హరికృష్ణ, నీలం రాజశేఖర్, రమేష్, నెమలి నిఖిల్, కిరణ్, వీరభద్రం, మిర్జాబేగ్, దుంపటి కృష్ణ, బజారు సత్యనారాయణ, కమల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు దగ్గరగా...సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి

**-బాలికలకు నేరాల పట్ల అవగాహన ఉండాలి**

**-సిఐ పాటి నాగబాబు**







మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)- ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఆదేశానుసారం ఏజెన్సీ ప్రాంతంలోనీ విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తులో ముందడుగు వేయడానికి కెరీర్ గైడెన్స్ అనే ఒక ప్రోగ్రాంని తీసుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో 2వ శుక్రవారం , 4వ శుక్రవారం నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మణుగూరులోని ఏ జి హెచ్ ఎస్ లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న విషయాల గురించి ప్రస్తావిస్తూ ఆయన జీవితంలో ఉన్నత స్థాయికి ఎలా ఎదిగారు అనే దాని గురించి వివరించారు. కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలో భాగంగా పదో తరగతి పూర్తయిన తర్వాత ఏ ఏ కోర్సులు తీసుకొని ఎలా ముందుకు వెళితే జాబులు సంపాదించుకోవచ్చు ప్రస్తుత సమాజంలో ఏ కోర్సులు బాగా డిమాండ్ ఉన్నాయి..వాటి గురించి అవగాహన కల్పిస్తూ జాబ్ సాధించడానికి మెలుకువలు చెబుతూ వారి జీవితంలో జరిగిన విషయాలను ఉదాహరణలుగా చెబుతూ ఎలా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులు పడుతున్న బాధలు చూసి బాధ్యత నేర్చుకొని దాని నుంచి ఎలా ఎదగాలి,ఏం అవ్వాలి అనుకునేది నిర్ణయించుకోవాలని సెల్ ఫోన్‌కి దూరంగా ఉండాలన్నారు. బాలికలకు సమాజంలో జరుగుతున్న నేరాల మీద అవగాహన కలిగి ఉండాలని, అటువంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో గిరిజన ఆశ్రమ పాఠశాల మణుగూరు నుంచి బహుమతులు పొందిన విద్యార్థులకు సిఐ చేతుల మీదగా మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ప్రాజెక్ట్ ఆఫీసర్ ను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ సార్ పెట్టడం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఉద్దీపకం అనే పుస్తకము తీసుకురావడం వల్ల అది వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని , ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను గిరిజనుల కోసం తీసుకురావడం జరిగిందన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు రాణి, వీరభద్రం, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి ,రాజ్యలక్ష్మి సుగుణ, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారావు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రమంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణస్వీకారం

**-హర్షం వ్యక్తం చేసిన ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్**




ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రమంత్రిగా మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత అజారుద్దీన్ కు పదవి లభించింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం రాజ్ భవన్లో అజారుద్దీన్ చేత రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో అజారుద్దీన్ రాష్ట్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్, ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..గత 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉండి పార్టీ అభ్యర్థుల గెలుపులో ముఖ్యభూమిక పోషిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత అజారుద్దీన్ కు మంత్రి పదవి లభించడం హర్షించదగ్గ విషయమని ఆయనకు మైనార్టీల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసేవారికి ఎన్నడూ అన్యాయం జరగదని ఈ ఘటనతో మరోమారు పునరావృతం అయిందని తెలిపారు. అజారుద్దీన్ ను కలిపి రాష్ట్ర క్యాబినెట్లో మొత్తం 15మంది మంత్రులున్నారని అన్నారు. పార్టీ విధానాలకు కట్టుబడి ఉన్న అజారుద్దీన్ కు మంత్రి పదవి లభించడంలో కృషిచేసిన ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. అజారుద్దీన్ కు మంత్రిపదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేసినవారిలో కాంగ్రెస్ నాయకులు ఎల్.కృష్ణ, ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, తోట వెంకటేశ్వర్లు, బండారి నాగేశ్వరరావులు ఉన్నారు.

# భూదస్తావేజులు మిస్సింగ్

**-అందజేసినవారికి నగదు ప్రోత్సాహకం**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణానికి చెందిన రాయని లలితమ్మకు సంబంధించిన ఇంటి హక్కుపత్రాలు అక్టోబర్ 21వ తారీఖున ఖమ్మం బస్టాండ్లో పోయినట్లు వారి కుమారుడు రాయని రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతనెల 21న పనినిమిత్తం ఖమ్మంకు వెళ్లగా అక్కడ బస్టాండ్లో ఇంటి ప్లాట్ పత్రాలు పోయినవని, ఎవరికైనా దొరికితే 9177761947 నంబర్ కు కాల్ చేసి తనకు అందజేయాలని కోరారు. అందజేసిన వారికి నగదు ప్రోత్సాహకం ఇస్తానని తెలిపారు. దొరికినవారు ఈ ప్లాట్ పత్రాలతో ఎటువంటి లావాదేవీలు జరుపలేరని దీనిపై రాయని లలితమ్మకు కుమారుడైన తనకే పూర్తి హక్కులు ఉంటాయని రాయని రాజు పేర్కొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదు కోవాలి

**- జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలీ**

**- సిపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-సిపిఎం ఇల్లందు మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ కుమార్ అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొంధా తుపాన్ కు ముందు, తర్వాత కురిసిన భారీ వర్షానికి జిల్లాలో పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు పండించిన రైతాంగం తమ పంటలు తీవ్రంగా నష్ట పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం మూలంగా దళారుల చేతిలో రైతాంగం నష్టపోతున్నారని అన్నారు. ఇల్లందు మండలం లో కురిసిన వర్షాల వలన రైతుల చేతికి వచ్చిన పంటలు భారీగా దెబ్బతిని రైతులు నష్ట పోయారని వారిని ప్రభుత్వ వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతన్నకి ఎకరాకి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. తడి సిన, మొలకెత్తైన, రంగు మరిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారమే కొనుగోలు చెయాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింతకాని మండలం పాతర్ల పాడు మాజీ సర్పంచ్ ఈ ఏఐకేఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి సామినేని రామారావుని దుండగులు దారుణంగా హత్య 8చేశారనీ,ఈ హత్య చేసిన కాంగ్రెస్ గుండాల్ని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపముఖ్యమంత్రి భట్టి అండతోనే జరిగిందని అన్నారు. పోలీసు పక్షపాత ధోరణి తో కాక నిష్పక్ష పాతంగా విచారణ జరపాలని కోరారు. హత్యా రాజకీయాలను పార్టీ ఖండిస్తుందని. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యం లో ఓడి పోతామనే భయం హత్య గావించారని, ఇలాంటి హత్యలకు భయపడేది లేదని అన్నారు. సామినేని రామారావు మృతికి సమావేశం సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించినారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి పార్టీ మండల కమిటీ సభ్యులు తాళ్లూరి కృష్ణ,సుల్తానా, మరియా, కోడెం బోస్, మాదారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుకలు



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్రం రావడంలో ముఖ్యపాత్ర పోషించారని వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. స్వాతంత్ర్య అనంతరం దేశంలో ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చారనీ దేశంలో గరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాలను పైకితేవాలని సమాజంలో వారికి గుర్తింపు రావాలని ఎంతో కృషిచేసినటువంటి మహానాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు సుదర్శన్ కోరి, జాఫర్, దమ్మలపాటి వెంకటేశ్వరావు, జానీ, సాంబమూర్తి, మండలరాము, ఎట్టి హరికృష్ణ, ఆరేం కిరణ్, పర్రెశ్రీను, యదలపల్లి అనసూర్య, కమలమ్మ , సలీం, అజమ్, యాకుబ్, గిరి, వెంకన్న, ఇమామ్, చిల్ల శ్రీనివాస్, పందిళ్ళ వెంకన్న, చిన్న, శ్రీను, కమల్ కోరి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం

**-పేదల నివాసాలను మరచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం సీసీ రోడ్డులు**
**-స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారుల వైఫల్యం......**
**-కరకట్ట పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి....**
**-సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి...**
**-పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను చేపడతాం ఈవో హామీ.....**




భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలం గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగానికి పాల్పడుతూ జనావాసాల మధ్య నిర్మించాల్సిన సిసి రోడ్డులో రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసం ఖాళీ స్థలాలకు వద్ద ప్రైవేట్ కాటేజీల వద్ద ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్మిస్తున్నారని పేదల నివాసాలను మరిచి ప్రైవేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే గ్రామపంచాయతీ అధికారుల విధానం సరైంది కాదని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తీవ్రంగా ఆరోపించారు. శనివారం స్థానిక సమస్యలను పరిష్కరించాలని పట్టణ వ్యాప్తంగా పేరుకుపోయిన పాశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ రాజుపేట జగదీష్ కాలనీ, కొత్త కాలనీ, సుభాష్ నగర్, అశోక్ నగర్, భూపతి రావు కాలనీ, సుందరయ్య కాలనీ, కుర్రాజులు గుట్ట, ఎంపీ కాలనీ, ఏఎంసీ కాలనీ,తదితర పేదలు నివసించే కాలనీలలో సైడ్ డ్రైన్ లు, సీసీ రోడ్డు లేక మురుగునీరు రోడ్లపై పారుతుందని అన్నారు. పెరిగిన జనావాసాలకు అనుగుణంగా వీధిలైట్లు కూడా లేక చీకట్లోనే వందలాది కుటుంబాలు గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఉండే కాలనీలలో కనీసం సైడ్ డ్రైన్లు కూడా నిర్మించని గ్రామపంచాయతీ అధికారులు రెడ్డి సత్రానికి 10 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు ని మంజూరు చేశారని అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు వ్యాపారులు చేసే ఖాళీ స్థలాల వద్ద సిమెంట్ రోడ్లను నిర్మించారని ఆరోపించారు. ప్రజలు ఇంటి పన్నుల రూపంలో డబ్బులు చెల్లిస్తుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరేలా రోడ్లు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. వెంటనే శివారు కాలనీలలో రోడ్లు నిర్మించకపోతే గ్రామపంచాయతీ పాలనను స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

**–స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారుల వైఫల్యం...**

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఈనెల 25 నుండి సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ పాదయాత్రలో జగదీష్ కాలనీ రాజుపేట అశోక్ నగర్ కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ భూపతి రావు కాలనీలలో అనేక స్థానిక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని గుర్తు చేశారు. జనావాసాల మధ్య మురుగునీరు చేరి దోమలు సైరవిహారం చేస్తున్నాయని అనేక కాలనీలలో ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను చేపట్టాలని కోరారు. అదేవిధంగా కరకట్ట పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించి గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షించాలని డిమాండ్ చేశారు.

**–రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం...గ్రామపంచాయతీ ఈవో**

పంచాయతీలకు ఎన్నికలు లేకపోవటం వల్ల నిధుల జాప్యం జరుగుతుందని విడుదలయ్యే అరకురా నిధులతో ఉన్నంతలో ప్రజలకు మేలు చేసే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని సిసిరోడ్లు డ్రైన్లు పరిశీలించి ప్రతిపాదనలు అధికారులకు పంపిస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని త్వరలో ఈ సమస్య కూడా పరిష్కరించి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ధనకొండ రాఘవయ్య, ఎస్ డి ఫిరోజ్, చాట్ల శ్రీనివాసరావు, కనక శ్రీ, నకిరేకంటి, నాగరాజు, ఉస్తేల జ్యోతి, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస, కొరడా శ్రీనివాసరావు, సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ బాబు, ఆది, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి వరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మొంథా తుఫానుతో అధిక వర్షపాతంతో నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని ఎకరానికి రూ 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని, తడిసిన పత్తిని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని బి ఆర్ ఎస్ అశ్వాపురం మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో తుఫానుకు దెబ్బతిన్న పంటచేలను పరిశీలించారు. అనంతరం బి ఆర్ ఎస్ మండల కార్యాలయంలో వారు విలేఖరుల తో మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఈ సంవత్సరం పత్తి సాగు చేస్తున్న రైతులు అకాల వర్షాలతో, అధిక వర్షపాతంతో పూర్తిగా నష్టపోయారన్నారు.దుక్కి దున్ని విత్తనాలను కొనుగోలుచేసి పైపాట్లు చేసి చీడపీడలు ఆశించకుండా మందులు కొట్టి, పంటకు పోషకాలను అందించి అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టినా,ఆరుగాలం శ్రమించిన రైతుల కష్టం అకాల వర్షాలతో కొట్టుకుపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు తీరా పంట చేతికి వచ్చే దశలో వచ్చిన ప్రకృతి విలయతాండవానికి



పూత, పిందెలు, కాయలు, రాలిపోయిచేతికి వచ్చిన పంట తీసుకుందామనుకున్న దశలో వర్షాలకు పత్తి కారిపోయి తీవ్రంగా నష్టపోయి వారి జీవితాలు కుదేలైనాయన్నారు. కొన్ని గ్రామాల్లో వచ్చిన వరదలకు చేలు మొత్తం నేలకు అతుక్కున్నాయన్నారు.భూసారాన్ని పట్టి ఎకరానికి 10 నుండి 12 క్వింటాలు వచ్చే పత్తి దిగుబడి నేడు మూడు నాలుగు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.అధిక వర్షపాతంతో కూడిన తేమతో పత్తి చేలు తెగుళ్లకు గురి అయి తీవ్రంగా నష్టపోయి,పెట్టుబడులు కూడా రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని ఎకరానికి రూ 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంబంధిత శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నిదేధికలు పంపి రైతులను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులు కూడా తడిసిన పత్తిని తేమ శాతం అని కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇచ్చి సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఆదుకొని నష్టపరిహారం ఇవ్వని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ తరుపున రైతులందరినీ ఏకం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మొండికుంట కాంగ్రెస్ పవన్ లో మహిళా తొలి ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమానత్వం అభివృద్ధి సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ప్రపంచ దేశాలలో గొప్ప పేరు తెచ్చుకున్న నాయకురాలని కొనియాడారు. 1971లో పాకిస్తాన్ దేశాన్ని రెండు భాగాలుగా చేసి శత్రువు బలాన్ని బలహీనపరిచిన నాయకురాలు నేటి పాలకులు ఇందిరా గాంధీనే అని నేటి పాలకులు ఆమెని ఆదర్శంగా తీసుకొని పాలన చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కొండబత్తుల ఉపేందర్, కందిమళ్ల రామిరెడ్డి, గుత్తికొండ పాములు, పులసాని రామిరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, తోట నాగయ్య, నర్సయ్య, పర్వత నరేష్, చిట్యాల సత్యనారాయణ ప్రకంటి గంగారెడ్డిశ్యామకూరి శంకరయ్య, సురకంటి గంగారెడ్డి, అదిదేలా ప్రతాపరెడ్డి, ముస్కు వీరారెడ్డి, కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# గుండాల పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు గుండాల పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సీఐ రవీందర్, ఎస్సై రహూఫ్ ఆధ్వర్యంలో గుండాల సెంటర్ నుంచి గురుకుల పాఠశాల వరకు వరకు 2కే రన్ నిర్వహించారు. దేశ ఐక్యత, సమగ్రతకు పటేల్ కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షపరులకు మహా అన్నదానం

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని మర్కోడుగ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని క్రేజీ జోన్ మెన్స్ వేర్ క్లాత్ స్టోర్ యజమాని యాసరపు నిఖిల్ ఏర్పాటు చేశారు. మండలంలోని ఆళ్లపల్లి,మర్కోడు తదితర ప్రాంతాల్లోని వందమంది అయ్యప్ప దీక్షపరులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యాసరపు కృష్ణ,యాసారపు చంద్రం, గురు స్వాములు రణం మల్లికార్జున్, పొదిల రాము, తాళ్లపల్లి రమేష్, పానుగంటి వెంకటేశ్వర్లు, బుర్ర వెంకన్న, సదానందచారి, తదితర స్వాములు పాల్గొన్నారు.



# నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఏఐటియుసి




ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి, రాష్ట్రం లో నైజాం పాలనకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ యూనియన్ కార్మిక వర్గ సంక్షేమం కోసం ఎర్ర జెండా స్ఫూర్తితో పోరాటాలు చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ లుఅన్నారు. శుక్రవారం విఠల్ రావు భవన్ ఆవరణలో జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలుత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ఏఐటియుసి పతాకావిష్కరణ చేయగా, అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ పాలనలో ఏఐటీయూసీ యూనియన్ 1920 అక్టోబర్ 31 న ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల చేతుల మీదుగా ఆవిర్భవించిందని, దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ లో నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక వర్గాన్ని ఏక తాటి పై నడిపించిన ఘనత ఏఐటియుసి దేనని వారు అన్నారు. నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నిర్విరామంగా పోరాటాలు , సమ్మె లు చేసి ఎన్నో హక్కులు సాధించిన ఘనత ఏఐటియుసి యూనియన్ కే దక్కుతుందని వారు తెలిపారు . కార్మికులను సంఘటితం చేస్తూ, వారికి జరుగుతున్న అన్యాయాలు ఎత్తి చూపుతూ, పోరాటపటిమను చూపిన ఘన చరిత్ర ఏఐటియుసికి ఉందన్నారు. గత 105 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను, 44కార్మిక చట్టాలను కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు కోడులుగా విభజించిందని, నాడు రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టీకరణకు, ప్రైవేటీకరణ కు పాల్పడిందని వారు ఆరోపించారు. సింగరేణి లో ఏఐటీయూసీ యూనియన్ అనేక పోరాటాలు చేసి కార్మికుల హక్కులు సాధించుకోవడం జరిగిందని, అమరవీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం ముందుకు వెళ్ళాలని, ఏఐటియుసి ని బలోపేతం చేయాలని వారు కోరారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఎర్ర జెండా యూనియన్ ఏఐటియుసి ఇచ్చే పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరజీవి గురు దాస్ గుప్తా 6వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.గుప్తా చిత్రపటానికి కె సారయ్య, నజీర్ అహ్మద్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గుప్తా కార్మికోద్యమ నాయకుడని అనుక్షణం కార్మికుల సమస్యలు పై పోరాటాలు నిర్మించెవాడని పార్లమెంట్ సభ్యులుగా ఉంటూ పార్లమెంట్ పక్ష సబ్యులుగా సిపిఐ పార్టీ నుండి తుది శ్వాస వరకు కొనసాగారని పార్లమెంటు లొ సంఘంటిత ,అసంఘటిత, కార్మికుల సమస్యలు పెనుభారం మోపిన ప్రభుత్వం దృష్టి కి తిసుకెల్లి అనేక హక్కులు కార్మికుల పక్షాణ సాదించిన ధన్యుడు గుప్తా లేనిలొటు నేడు ప్రత్యక్షంగా అగుపిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. నేడు కార్మికుల నడ్డివిరిచె విదంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ అనేక నల్ల చట్టాలు చెస్తావుంటె తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంట్ నిద్రావస్థలో ఉన్నారని వారు అన్నారు. గుప్తా అశయసాదన కొసం పార్టీ ప్రజా సంఘాలు పనిచెయాలని సమావేశంలో పిలుపు ఇచ్చారు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచి ఉపాద్యక్షులు దాసరి రాజారామ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ ,బందం నాగయ్య,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్ రావు,మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అద్యక్షురాలు కమటం చంద్ర కళ,ఎఐటియుసి జిల్లా సమితి సబ్యులు గుగులోత్ కృష్ణ,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బానొత్ బాలాజీ,బొల్లి కొమరయ్య, ఫిట్ కార్యదర్శులు దాట్ల వేంకటేశ్వర్లు, జయరాజ్,మాలోత్ హరిసింగ్, నూనె శ్రీనివాస్, మురహరి, ఎస్ రవి, మంచాల వేంకటేశ్వర్లు, అన్వర్, యాకూబ్, ఆశొక్ కుమార్, కలవల సిద్దార్థ్, తిరుమల రావు, ఓరెం శ్రీనివాస్, వివి శ్రీనివాస్, రామారావు, విజయ్, భాస్కర్, ఆలేం రాఘవేంద్రరావు, రెంటాల సదానందం, వేంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్,కలవల రాజారామ్, కనకతార,స్వరుపా, సుజాత, చంద్ర కళా, వీరమ్మ, విజయ, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పై దాడికి యత్నించిన 14 మందిపై కేసు నమోదు

**- ఎస్సై రవి**




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పై దాడికి యత్నించిన 14 మందిపై ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేసారు.వివరాలను ఎస్సై రవి వెల్లడించారు. అన్నారుపాడు గ్రామానికి చెందిన గంగా అనె యువతిని జూలూరుపాడు గ్రామం న్యూ కాలనీకి చెందిన అఖిల్ అనె యువకుడు ప్రేమ వివాహం చేసుకున్నాడని, దంపతులు మేజర్ లు కావడంతో తమకు రక్షణ కల్పించాలని జూలూరుపాడు పోలీసులను ఆశ్రయించారని పేర్కొన్నారు.దంపతులు పోలీస్ స్టేషన్ లో ఉన్నారనే సమాచారాన్ని తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు,బంధువులు, అన్నారుపాడు గ్రామానికి చెందిన సుమారు 100 మంది వ్యక్తులతొ పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ కుమార్తెను తమకు అప్పగించాలని, లేనియెడల తాము ఆందోళన చేస్తామని చెప్పారని తెలిపారు.ఎస్సై రవి ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ చేసి,సదరు యువతి గంగా అభిప్రాయం అందరి సమక్షంలో తెలుసుకొనగా తాను మేజర్ నని,ప్రేమించిన వ్యక్తితోనే జీవిస్తానని తేల్చిచెప్పడం జరిగిందన్నారు. యువతి మాటలు విన్న యువతి తల్లితండ్రులు, బంధువులు ఆవేశంతో పోలీసులతొ వాగ్వాదానికి దిగి పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తూ పోలీస్ స్టేషన్ లొని వస్తువులను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు.జూలూరుపాడు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు దాడి ఘటనలో పాల్గొన్న 14 మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. దాడికి యత్నించిన మరి కొందరిని వీడియోల ఆధారంగా గుర్తించి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి పేర్కొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

**-సామాజిక భద్రత తప్పనిసరిగా అమలు చేయాలి:**

**- ఎస్ సీ ఎం సీ ఎం ఎస్ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టర్ మజ్దూర్ సంఘ్ (ఏ బీ కె ఎం ఎస్.బీ ఎం ఎస్ అనుబంధం) ఆధ్వర్యంలో కొత్తగూడెం, కార్పొరేట్ మరియు ఎల్లందు ఏరియాలలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశానికి సంఘం ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి. మాధవ నాయక్లి (కార్యదర్శి, ఏ బి కే ఎం ఎస్) మంద రమాకాంత్ (ప్రధాన కార్యదర్శి, పెన్షనర్స్ అసోసియేషన్ మరియు ఏ బి కే ఎం ఎస్ కార్యవర్గ సభ్యులు), మహేష్ (వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్ సి ఎం సి ఎం ఎస్ టి.ఎస్. పవన్ కుమార్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎఫ్ సి ఎం సి ఎం ఎస్), రామ్ సింగ్ (ఉపాధ్యక్షుడు, ఎస్ సి ఎం కె ఎస్ జి.వి. కృష్ణారెడ్డి (ఉపాధ్యక్షుడు, కార్పొరేట్ ఏరియా), నాయిని సైదులు (ఉపాధ్యక్షుడు, ఎల్లందు ఏరియా), మరియు ఇనుపనూరి నాగేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి, ఎస్ సి ఎం కె ఎస్) తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులపై జరుగుతున్న శ్రమ దోపిడీపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా "సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు లేరు" అని ప్రకటించడం దురదృష్టకరమని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థను "ఏటీఎం"లాగా వాడుకుంటూ, కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న సింగరేణి సంస్థ కోల్ ఇండియా తరహాలో హై పవర్ కమిటీ వేతనాలు మరియు సామాజిక భద్రతా పథకాలు అమలు చేయకపోవడం తీవ్ర నిరసనకు గురి అవుతుందని పేర్కొన్నారు.

కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు క్వార్టర్స్, వైద్య సదుపాయాలు, పిల్లలకు విద్యా సౌకర్యం, బోనస్ వంటి ప్రయోజనాలు బి ఎం ఎస్ నిరంతర పోరాటాల ఫలితంగా అందుతున్నాయని గుర్తు చేశారు. కానీ సింగరేణిలో గెలిచిన సంఘాలు ఐటీయూసీ , ఐ ఎన్ టి యు సీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని విమర్శించారు.తరువాత నూతన కమిటీలను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందించి, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ ఏకతాటిపై కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్పొరేట్ ఏరియా కమిటీ వెల్లడించారు.కొప్పరి క్రాంతి కుమార్ ఉపాధ్యక్షుడు,ఎడ్ల రాకేష్ %-% కార్యదర్శి,పిట్టల రాజశేఖర్ %-% కోశాధికారి,గుర్రం సృజన్, యు. కృష్ణ ,సామంతుల విజయ్ కుమార్ %-% జాయింట్ సెక్రటరీ నాగరాజు భాస్కర్, నాగవల్లి రాజేష్,మంద అజయ్ లలిత, అశ్విని-జాయింట్ సెక్రెటరీ,

**కళ్యాణి, కోటేశ్వరి %-% ఆర్గనైజింగ్ సెక్రెటరీ.**

అదేవిధంగా కొత్తగూడెం ఏరియా కమిటీ లో జీ. రఘు %-% ఉపాధ్యక్షుడు, పి. సురేష్ %-% కార్యదర్శి,సూరిబాబు %-% కోశాధికారి, బి. సురేష్, జి. వీరన్న, కె. జస్వంత్ %-% జాయింట్ సెక్రటరీలు డి. రాజశేఖర్, జె. పూర్ణచందర్, టి. రమేష్ %-% ఆర్గనైజింగ్ సెక్రటరీలు

ఇల్లందు ఏరియా కమిటీలొ టి రవికుమార్ , ఉపాధ్యక్షులు వినోద్ , కార్యదర్శి పరంజ్యోతి , కోశాధికారి రాకేష్ ,జాయింట్ సెక్రెటరీ

పి రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్నుకున్నట్లు తెలిపారు.

# చేపల పెంపకంతో బహుళ ప్రయోజనాలు

**-సింగభూపాలెం చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే కూనంనేని.**

**-పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు**



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం, సింగభూపాలెం చెరువులో మత్స్యశాఖ మంజూరు చేసిన 74100 చేపపిల్లలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు కలిసి చేప పిల్లలను చెరువులోకి విడుదల చేశారు . అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు జీవనాధారంగా నిలుస్తాయని, చేపల పెంపకం ద్వారా రైతులు, మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. ప్రతి చెరువు సజీవంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు తమవంతు భాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్యశాఖ జిల్లా అధికారి అహ్మద్ ఇంతియాజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, వివిధశాఖల అధికారులు , కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ,సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,కాంగ్రెస్ , సిపిఐ నాయకులు , స్థానికులు పాల్గొన్నారు.

# మొంథా తుఫానుకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయాలన్న కొండపల్లి శ్రీధర్**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మొంథా తుఫాన్ ప్రభావంతో జూలూరుపాడు మండలంలోని పత్తి,మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పేర్కొన్నారు.బెతాళ్లపాడు గ్రామంలో తుఫాన్ కు ధ్వంసం అయిన పంటలను శుక్రవారం సిపిఎం నాయకులు పరిశీలించారు.కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కు మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని పత్తి పంట పూర్తిగా తడిసిపోయి మొక్కలు వచ్చే విధంగా ఉందన్నారు.తుఫానుకు ముందు నుంచే తక్కువ ధరకే మార్కెట్ లొ పత్తి కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు.తుఫాన్ తీవ్రతకు మిర్చి తోటలు పూర్తిగా నేలమట్టమైయ్యాయని,దింతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని తేమశాతంతొ సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని కోరారు.మిర్చి రైతులకు నష్టపరిహారంగా ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని శ్రీధర్ డిమాండ్ చేసారు.పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం నుంచి అధిక వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, మొంథా తుఫాన్ కు మిర్చి,పత్తి,బొప్పాయి,మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని,తీవ్ర గాలులకు దెబ్బతిన్న పంటను సర్వే జరిపి నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రెడ్డి బోయిన గోవిందు,శాఖ కార్యదర్శి రెడ్డి బోయిన శ్రీను,పార్టీ సభ్యులు నవీన్,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# బాలలు సురక్షిత అంతర్జాలాన్ని వినియోగించేలా చూడాలి

**-ఆన్లైన్లో వేధింపులకు గురికాకుండా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి**
**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్**






కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్) – బాలలు అంతర్జాలాన్ని ఫోన్ వినియోగించేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్ పేర్కొన్నారు
స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు మీటింగ్ హాల్ నందు జిల్లాస్థాయి అధికారులకు భరోసా షీ టీం బాలల సంక్షేమ కమిటీ సైబర్ క్రైమ్ మరియు పారా లీగల్ వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ
ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో అంతర్జాలము చరవాణి కంప్యూటర్ ట్యాబ్ మొదలగునవి వినియోగించడం ఆవశ్యకమైన సమయంలో పిల్లలు వాటిని వినియోగించేటప్పుడు అనేక రకాల వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు అతిగా వినియోగించడం వలన బాలలు అనేక రకాల మానసిక శారీరిక సామాజిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా సామాజిక మాధ్యమాలను అతిగా వినియోగించడం వల్ల వారి జీవితంలో విలువైన సమయాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు . కావున పారా లీగల్ వాలంటీర్లు మరియు అందరూ ఈ విషయాల పట్ల విరివిగా జిల్లా అంతట విస్తృత ప్రచారం చేయాలని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరాలని సూచించారు . జిల్లా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని నల్సా పథకాలు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ప్రయోజనాలను పారా లీగల్ వాలంటీర్లు నిరంతరం గ్రామస్థాయిలో ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఆన్లైన్ మోసాల పట్ల 1930 నెంబర్ కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలలు మహిళలు సురక్షితంగా ఉండడానికి గత 33 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు నిమిషానికి 16 మంది అంతర్జాలం ద్వారా వేధింపులకు గురవుతున్నారని దానిని 0 కి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం శిక్షణా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు సంబంధిత శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో బాలలందరూ సురక్షితంగా ఉండాలని సంతోషకరమైన బాల్యాన్ని ఆనందించాలని తమ ఆశయమని తెలిపారు అలాగే బాలల సంబంధించిన సమస్యలు ఏమున్నా చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలిపి రక్షణ పొందాలని తెలిపారు
అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అంతర్జాల నిపుణుడు బాలినేని వెంకీ నాయుడు ఆన్లైన్లో మోసాలు ఏ విధంగా జరుగుతాయి అనవసరమైన యాప్లను ఎలా గుర్తించాలి మొబైల్ ఫోన్లో అనవసరమైన లింకులు వెబ్సైట్లు యాప్లు ఇన్స్టాల్ కాకుండా టూల్ కిట్స్ ఎలా ఉపయోగించాలి, డీప్ ఫేక్ న్యూస్ ఎలా గుర్తించాలి, పిల్లలకు ఫోన్ ఇచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించారు
ఈ కార్యక్రమం నందు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత సైబర్ నిపుణుడు వెంకీ నాయుడు బాలినేని, భరోసా ఎస్ఐ అరుణ, షీ టీం ఎస్ఐ రమాదేవి, సైబర్ క్రైమ్స్ ఎస్సై షేక్ జుబేదా, బాలల సంక్షేమ సమితి సభ్యులు అంబేద్కర్ సుమిత్రాదేవి, సాధిక్ పాషా పాల్గొన్నారు.

# దళారుల చేతిలో మోసపోవద్దు

**– ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి**
**-ఎమ్మెల్యే జారె**



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఖరీఫ్ 2025-26) ను శుక్రవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యం అన్నారు. ప్రతి రైతు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం తగిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటా రూ 500 బోనస్ అందజేస్తుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ పంటను సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా రైతులకు తగిన సదుపాయాలు కల్పించబడతాయని ధాన్యం తూకం చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దని సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మార్కెట్ కమిటీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

**వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**



మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) -దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని స్థానిక ఎమ్మెల్యే పాయ%శీ% వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ వర్ధంతి సందర్భంగా ప్రజా భవన్ క్యాపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన పాలన సమయంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ప్రధాని హెూదాలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకుని ముందుకు నడిచారన్నారు.భారతదేశ చరిత్ర ఎన్నటికీ మర్చిపోలేని వ్యక్తుల్లో ఆమె ఒకరని... దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కాటబోయిన నాగేశ్వరరావు , టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహజ ఉత్పత్తులను ప్రోత్సహించండి



కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్) సహజసిద్ధమైన, రోగాలురాని, సువాసనలతో కూడిన ఉత్పత్తులను నిత్యజీవితంలో, కుటుంబ సమేతంగా వాడుకోవాలని సహజ ప్రకృతి కవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్. జయరాజు అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపంలో గల "ఉదయం నేచర్ క్యూర్ సెంటర్లో" కుంకుడు కాయల రసంతో తయారుచేసిన ఐదు రకాల ప్రొడక్ట్స్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో, అంతర్జాతీయంగా పేరుగాంచిన లోకసాని పద్మా రెడ్డి అనే రైతు ప్రకృతి సహజసిద్ధంగా కుంకుడుగాయలతో అనేక రకాల ప్రొడక్ట్స్ ని తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా, నిరంతరం సమాజ సేవలో, ప్రకృతి సేవలో తరిస్తున్న ప్రకృతిక కవి జయరాజు బి మంగతాయి దంపతులను ఆశ్రమం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు స్థానిక ప్రకృతి వైద్యులు సుగుణారావు, రిటైర్డ్ సింగరేణి జిఎం శనగ వెంకటేశ్వర్లు, మనకీ బాత్ మొక్కల రాజశేఖర్, కరాటేలో గిన్నిస్ హెూల్డర్ మాటూరు మహావిష్ణుమూర్తి, దయానందసాగర్, బంగారి శంకర్, శోభారాణి, దశరథ్ రజ్వాలు పాల్గొనగా చిన్నారి నైనిక రజ్వా జయరాజు దంపతులకు మొక్కను అందించి అభినందనలు అందుకున్నారు.

సూర్య
శనివారం 01, నవంబర్ 2025

# ఘనంగా పూజిత అక్టోబర్ మాసోత్సవ జపమాల వేడుకలు





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) – ప్రతి ఏడాది అక్టోబర్ మాసంలో పరిశుద్ధ మరియమ్మ జపమాల మహోత్సవ వేడుకలు శ్రీసభ ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో ఖమ్మం పీఠాధిపతులు, మోస్ట్ రెవరెండ్ బిషప్ తండ్రి సగిలి ప్రకాష్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగిందని, పునీత పౌలు, పేతురు గార్ల దేవాలయ విచారణ గురువు రేవరెండ్ పాదర్ సిద్దిల జేసు ప్రసాద్, డీకన్ బ్రదర్ అరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ఆర్సియం దేవాలయాల్లో అక్టోబర్ 31 చివరిన విచారణలో,క్రైస్తవ భక్తులు,విశ్వాసులు కుటుంబాల సమేతంగా ప్రత్యేక పరిశుద్ధ మరియమాత జపమాల,పూజిత మాసంగా, నిష్కలంక మరియమాత జపమాలను జరిపించడం ఆనవాయితీ వస్తుందన్నారు. దేశాల వ్యాప్తంగా పరిశుద్ధ మరియమ్మ అనేకమందికి చిన్నారులకు దర్శనమిచ్చి, ఆయాగ్రామాల భక్తుల స్థితిగతులను, అద్భుతాలను, స్వస్థతలను కేవలం 53 పూసల జపమాలతో అద్భుతాలనుచేసి, ఆరోగ్యమాతగా ఇహపరలోకంలో వెలిసిన పరిశుద్ధ మరియమ్మ అన్నారు.మే,అక్టోబర్ మాసంలో మరియమ్మ సమర్పించిన మాసంగా పరిగణిస్తూ జపమాల జపించడం,ఏసుతల్లి ఆశీర్వదించిన మరియా జాకీమన్నమ్మల గారాలపట్టి, వరపుత్రుని మోసిన బంగారుతల్లి,పరిశుద్ధ మాతగా కొనియాడతారని, కానాపల్లిలో ప్రభువుకు తోడ్పడిన ఆరోగ్యమాత ప్రార్ధనతో సర్వలోక మానవాళి ధన్యత పొందినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఎస్ సిస్టర్ సుపీరియర్ ప్రశాంత, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘపెద్దలు రాంబాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, ఉపదేశులు బొమ్మెర నాగేశ్వరరావు అంబోజు అంతోని, కీసర కిరణ్, మరియదల నాయకురాలు సులోచన, సుగుణ,లక్ష్మీ రాజి,జయమ్మ, సునీత,అన్నపూర్ణ,రుక్మిణి, లలిత, నవీన్, జీవన్, జోజి, శృచిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యకు దగ్గరగా...సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి

**-బాలికలకు నేరాల పట్ల అవగాహన ఉండాలి**
**-సిఐ పాటి నాగబాబు**







మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్న్యూస్)– ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఆదేశానుసారం ఏజెన్సీ ప్రాంతంలోనీ విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తులో ముందడుగు వేయడానికి కెరీర్ గైడెన్స్ అనే ఒక ప్రోగ్రాంని తీసుకు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో 2వ శుక్రవారం , 4వ శుక్రవారం నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మణుగూరులోని ఏ జి హెచ్ ఎస్ లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న విషయాల గురించి ప్రస్తావిస్తూ ఆయన జీవితంలో ఉన్నత స్థాయికి ఎలా ఎదిగారు అనే దాని గురించి వివరించారు. కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలో భాగంగా పదో తరగతి పూర్తయిన తర్వాత ఏ ఏ కోర్సులు తీసుకొని ఎలా ముందుకు వెళితే జాబులు సంపాదించుకోవచ్చు ప్రస్తుత సమాజంలో ఏ కోర్సులు బాగా డిమాండ్ ఉన్నాయి..వాటి గురించి అవగాహన కల్పిస్తూ జాబ్ సాధించడానికి మెలుకువలు చెబుతూ వారి జీవితంలో జరిగిన విషయాలను ఉదాహరణలుగా చెబుతూ ఎలా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులు పడుతున్న బాధలు చూసి బాధ్యత నేర్చుకొని దాని నుంచి ఎలా ఎదగాలి,ఏం అవ్వాలి అనుకునేది నిర్ణయించుకోవాలని సెల్ ఫోన్కి దూరంగా ఉండాలన్నారు.బాలికలకు సమాజంలో జరుగుతున్న నేరాల మీద అవగాహన కలిగి ఉండాలని, అటువంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో గిరిజన ఆశ్రమ పాఠశాల మణుగూరు నుంచి బహుమతులు పొందిన విద్యార్థులకు సిఐ చేతుల మీదగా మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ప్రాజెక్ట్ ఆఫీసర్ ను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ సార్ పెట్టడం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఉద్దీపకం అనే పుస్తకము తీసుకురావడం వల్ల అది వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని , ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను గిరిజనుల కోసం తీసుకురావడం జరిగిందన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు రాణి, వీరభద్రం, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి ,రాజ్యలక్ష్మి సుగుణ, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారావు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షేక్ పెట్ డివిజన్ ఇన్చార్జిగా...గద్దల రమేష్



పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్) – జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ సందర్భంగా పాల్వంచకు చెందిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ ను షేక్ పేట్ డివిజన్ ఇన్చార్జిగా నియమితులయ్యారు ఈ మేరకు తెలంగాణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఉత్తర్వులు విడుదల చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ప్రీతంకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గద్దల రమేష్ శుక్రవారం మాట్లాడుతూ తన పై నమ్మకంతో షేక్ పేట్ ఇంచార్జి బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా అహర్నిశలుగా పనిచేస్తానని అన్నారు. షేక్ పేట్ డివిజన్ బూతులలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. గద్దల రమేష్ నియామకం పై రాష్ట్ర నాయకులు వివిధ జిల్లా నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్ ) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ప్రధాని అఖిలభారత కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలోఇందిరమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్ష్మయ్య మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరమ్మ సేవలు సేవలు వెలకట్టలేనివన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన నేత ఇందిరమ్మ అన్నారు. ఉక్కు మహిళగా ప్రపంచ దేశాలలో కీర్తించిన ఘనత తనకే దక్కుతుందని తెలిపారు.భారత జాతి గర్వించదగిన పాలన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బచ్చు వెంకటరమణ, తోట సత్యనారాయణ, బరాజు సంపత్, గాదె ప్రతాపరెడ్డి, గిద్దే నరసింహారావు, బూతం వెంకన్న, నేలపట్ల వీరారెడ్డి, భూక్యా కాళిదాసు, కోలా శశికాంత్ , కుంజా జాను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రమంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణస్వీకారం

**-హర్షం వ్యక్తం చేసిన ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రమంత్రిగా మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత అజారుద్దీన్ కు పదవి లభించింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం రాజ్ భవన్లో అజారుద్దీన్ చేత రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో అజారుద్దీన్ రాష్ట్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్, ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..గత 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉండి పార్టీ అభ్యర్థుల గెలుపులో ముఖ్యభూమిక పోషిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత అజారుద్దీన్ కు మంత్రి పదవి లభించడం హర్షించదగ్గ విషయమని ఆయనకు మైనార్టీల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసేవారికి ఎన్నడూ అన్యాయం జరగదని ఈ ఘటనతో మరోమారు పునరావృతం అయిందని తెలిపారు. అజారుద్దీన్ ను కలిపి రాష్ట్ర క్యాబినెట్లో మొత్తం 15మంది మంత్రులున్నారని అన్నారు. పార్టీ విధానాలకు కట్టుబడి ఉన్న అజారుద్దీన్ కు మంత్రి పదవి లభించడంలో కృషిచేసిన ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. అజారుద్దీన్ కు మంత్రిపదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేసినవారిలో కాంగ్రెస్ నాయకులు ఎల్.కృష్ణ, ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, తోట వెంకటేశ్వర్లు, బండారి నాగేశ్వరరావులు ఉన్నారు.